# పెద్దకథ ప్రారంభం!

## విడిన మబ్బుతెరలు

[పెద్దకథ]



వాళ్లూరి భాగ్యలక్ష్మి

గంగాధర

"అమ్మా!" ఆకలేస్తోందమ్మా! కొంచెం అన్నని పెట్టమ్మా! జాలిగా అడుగుతున్న కొడుకుం చూస్తూ అలానే ఉండిపోయింది జానకమ్మ. ఆమెకేం చేయాలో తోచటం లేదు మూటమూడు డిగ్రీల జ్వరంతో ఒళ్ళు పేలిపోతూంది కళ్ళు జ్యోతుల్లా పెరిగిపోతున్నాయి బక్కచిక్కిన శరీరంతో, మంచాని కంటుకుపోయిన కొడుకుని చూస్తుంటే, ఆమె కడుపు తరుక్కుపోతోంది. ఆకలితో అలమటిస్తున్న కొడుక్కి అన్నమెలా పెడుతుంది? అదీకాక ఇంతవరకూ పాయిలో పిల్లి లేవనేలేదు "రాధ రావాలి! ఏదన్నా తెస్తే ఇపుడు వండాలి అయినా జ్వరపు పిల్లడికి అన్నం పెడితే ఇంకా ఏమన్నా ఉందా? ఆలోచిస్తూ.. అపుడపుడు గుమ్మం కేసి చూస్తోంది జానకమ్మ

అమ్మ తన మాట వినిపించుకోవటం లేదని.. "అమ్మా! అక్క ఇంకా రాలేదా?" అని అడిగాడు వేణు, తల్లి ముఖంలోకి చూస్తూ

"లేదు బాబూ! డాక్టరిగారి కోసం వెళ్ళింది. ఆయన వస్తే సరేసరి! లేకపోతే, నీవు అన్నం తిన వచ్చో, లేదో, అడిగి వస్తుంది' బియ్యం లేవని చెబితే, కొడుకు బాధపడుతాడనీ, ఏదో విధంగా అతన్ని మరిపించాలని ఆతల్లి ఆశ

అమ్మ చెప్పిన మాట నిజమో, అబద్ధమో, ఆ కొడుక్కి బాగా తెలుసు అందుకే అమ్మని మరి బాధ పెట్టలేక, ప్రక్కకు తిరిగి కళ్ళు మూసుకుని పడుకున్నాడు వేణు

కొడుకు అటుతిరిగి పడుకోగానే నెమ్మదిగా లేచి వచ్చి వీధి గుమ్మంలో నిల్చుంది, రాధ కోసం ఎదురు చూస్తూ జానకమ్మ

ఆకాశమంతా, కారుమబ్బులతో నిండిపోయి, పగలే రాత్రిగా చేసేటంత భయంకరంగా తయారయింది అపుడపుడు గుండె లదిరిపోయేటట్లుగా ఉరుము లురుముతున్నాయి ఈదరగాలి కిటికీ తలుపుల్ని అదరగొట్టేస్తోంది

ఆకాశంలానే జానకమ్మ మనసు కూడా కారు మేఘాలతో నిండి అల్లకల్లోలంగా తయారయింది

ప్రొద్దుటనగా వెళ్ళిన రాధ ఇంకా ఇంటికి చేరలేదే! ఎక్కడెక్కడ తిరుగుతుందో, ఏమో! ఆఫీసు టైము కూడా అయిపోతోంది త్వరగా ఇంటికి వస్తే బాగుండును పిచ్చిపిల్ల! ఆనందంగా గడపవలసిన ఈ వయసులో బరువంతా మీద పడిందాయె! ఏమిటో! ఎపుడు తీరతాయో, ఈ ఇక్కట్లు? కూతురి కోసం ఎదురు చూస్తూ. గుమ్మంలోనే చతికిలబడింది జానకమ్మ

తడబడే అడుగులతో, చకచకా నడుస్తోంది రాధ అపుడపుడు ఆకాశం వంక చూస్తూంది. సన్నగా చినుకు ప్రారంభమైంది చేతిలో ఉన్న సంచిని గట్టిగా పట్టుకుని గబగబా నడుస్తూ ఆలోచిస్తోంది రాధ

ఆఫీసు టైము అయిపోయింది నిన్న కూడా, ఆఫీసుకు లేటయిపోయింది నిన్న తన అదృష్టం బాగుండ బట్టి బాస్ ఏమీ అనలేదు ఈ రోజు మటుకూ.. చివాట్లు తప్పవు ఇంకా ఇంటికెళ్ళి బియ్యం అమ్మకివ్వాలి! అమ్మ వండాలి! ఎంత లేదన్నా ఇంకో గంటన్నా పడుతుంది వేణూ ఏం గొడవ పెడుతున్నాడో, ఏమో! అన్నం పెట్టమని. ఈరోజు నిద్ర మంచం మీద మంచే లేచాడు ఆక

లంటూ, పాపం! అమ్మ మటుకూ, ఏంచేస్తుంది! ఇంట్లో ఏం లేందే! పైగా జ్వరం కూడా వచ్చింది! పాపం! ఎలా తింటాడూ? పోనీ రొట్టె కొనుక్కెడితే ఈ ఆలోచన రాగానే చేతిలో ఉన్న డబ్బులు చూసుకుంది రాధ సరిగా అర్ధరూపాయి మిగిలింది మరోసారి ఆకాశం వంకకు చూసి చకచకా నడుస్తూ ప్రక్క మలుపు తిరిగి, అక్కడే ఉన్న మిఠాయి దుకాణంలోకి వెళ్ళింది రాధ అర్ధరూపాయి ఇచ్చి ఒకరొట్టె తీసుకుని, ఇంటికి బయలుదేరింది ఇంతలో, జోరున వాన కురువసాగింది 'ఎలా ఇంటికి చేరేది?' ఆలోచిస్తూ. ఆగిపోయిన ఆమెను చూచి "లోపలకు రామ్మా! వాన వెలిశాక వెడుదువు గాని!'' అన్నాడు మార్వాడీ లోపలకు వచ్చి, ఒక ప్రక్కగా నిలుచుంది రాధ, వచ్చేపోయే వారిని చూస్తూ.

'హల్లో! రాధా మీరిక్కడున్నారేం?' అన్న మాట విని ఉలిక్కిపడింది రాధ అపుడే కారు దిగి లోపలకు వస్తున్నాడు డాక్టర్ సుధాకర్! తన బాస్ ఫ్రెండ్, అతన్ని ఒకసారి ఆఫీసులోనే చూచింది బాస్ పరిచయం చేశారు అంతే! అపుడు చూడటమే అతన్ని! ఇంత చనువుగా పలుకరిస్తాడేమిటీ? అనుకుంటూ అతని వైపు చూసింది రాధ

'ఏదన్నా పని మీద వచ్చారా?' లోపల కొచ్చి అడిగాడు సుధాకర్

'అవునండీ! మా తమ్ముడికి జ్వరంగా ఉంటే బ్రెడ్ కొనుక్కెడదామని వచ్చాను' అంది రాధ ముక్తసరిగా

"అరరే! జ్వరమెప్పటి నుంచీ! మీ ఫామిలీ డాక్టరున్నారా?' ఆత్రంగా అడుగుతున్న అతన్ని చూచి మనసులో మరింత విసుక్కుంది రాధ

ఫామిలీ డాక్టర్! తమకా అదృష్టం కూడానూ తేరగా పెట్టించిన గవర్నమెంటు హాస్పిటలూ అందులో పోసే ఎర్రనీళ్ళూ తమకు గతి! ప్రయివేటు డాక్టర్ను పెట్టుకునే స్తోమతుందా తమకు ? అయినా ఎవరు చూస్తే తనకెందుకూ? ఒక్కసారి పరిచయ మవగానే ఏమిటో ఆ చనువు? తన దారిని తను పోకూడదూ? యక్షప్రశ్నలు వేయకుండా! ఆలోచిస్తున్న ఆమెను చూచి 'ఏం? నా ప్రశ్నకు జవాబు చెప్పలేదేం?' అన్నాడు సుధాకర్

"అబ్బే! ఏముందండీ! ఏదో మామూలు జ్వరమేగా! అంతగా ఎక్కువయితే సాయంత్రం హాస్పిటలుకి తీసుకెడతాను అంతమాత్రానికే డాక్టరెందుకూ!' అంది రాధ లేని నవ్వు తెచ్చుకుంటూ

"భలేవారే ! వర్షం వెలవలేదు కదా! మిమ్మల్ని డ్రాప్ చేసినట్లూ ఉంటుందీ! మీ తమ్ముడిని చూసినట్లూ ఉంటుంది!' అని ఆమె సమాధానానికి ఎదురు చూడకుండా, కారు వెనకడోర్ తీసి నుల్చున్నాడు సుధాకర్

ఇంక ఏమీ చెయ్యలేక, మాట్లాడకుండా వెనక సీట్లో కూర్చుంది రాధ నెమ్మదిగా డ్రైవ్ చేస్తూ ఆమెనేమిటో అడుగుతున్నాడతను కానీ అతనడిగేదేమి ఆమెకు వినిపించటంలేదు ఆమె మనసంతా ఇంటి మీదే ఉంది అమ్మ ఏమనుకుంటుందీ? పరాయి మొగాడితో కార్లెక్కి షికార్లు కొడుతోంది! అనుకోదూ! అబ్బే! అమ్మ ఎపుడూ అట్లా అనుకోదు. అమ్మకు తన మనసు తెలియదూ! తన కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. వేణు ఏడ్చి ఏడ్చి పడుకునుంటాడు పోన్లే! సమయానికి దేముడల్లే వచ్చాడితను లేకపోతే తను ఎప్పటికి చేరేదో ఇంటికి ఆలోచనల్లో మునిగిన ఆమె "మీ ఇల్లేదీ!''అన్న సుధాకర్ మాటలకు ఈ లోకంలోకి వచ్చింది అపుడే తమ వీధిలోకి వచ్చేసింది కారు ఆరోజా యధాలాపంగా తమ వీధి పేరు తెలుసుకున్నాడతను

"అదిగో! ఆ పెద్దజాజి పందిరి లేదూ! అదే మా ఇల్లు '' అంది రాధ కారు వారి ఇంటి ముందాగింది

రాధ కోసం ఎదురు చూస్తున్న జానకమ్మ, తమ ఇంటి ముందర కారు ఆగడం చూచి లేచి నుల్చుంది

ముందుగా కారు దిగిన కూతుర్ని చూచి తెల్లబోయింది జానకమ్మ

"రండి! డాక్టరుగారూ!''అని తను ముందుగా లోపల కెళ్ళింది రాధ

జానకమ్మ హడావిడిగా లోపల కెళ్ళి ఇంట్లో ఉన్న ఒక్క కుర్చీ గుడ్డతో తుడిచి వేణు మంచానికి దగ్గరగా వేసింది ఆమె మనసు కూతురి పట్ల కృతజ్ఞతతో నిండిపోయింది. తనతో, వేణుని మరపించేందుకు అన్నమాట అక్షరాలా నిజమైంది వేణూ కోసం రాధ డాక్టరుని తీసుకొచ్చింది పిచ్చిపిల్ల! దాని కెంత ప్రేమో తమ్ముడంటే! రాలబోతున్న కన్నీటిని కొనగోటితో తుడుచుకుంది జానకమ్మ

"లోపలకు రండి బాబూ! ఇలా కూర్చోండి!" అని కుర్చీ చూపిందామె నెమ్మదిగా లోపలకొచ్చి కూర్చున్నాడు సుధాకర్ వేణు నిద్రపోతున్నాడు జానకమ్మ సుధాకర్ని పరీక్షగా చూస్తోంది

పచ్చగా దబ్బపండు చాయ ఆరడుగుల విగ్రహం నొక్కుల జుట్టూ, తెల్లని బట్టలతో రీవిగా కుర్చీలో కూర్చున్న అతను ఆమె కంటికి తన పాలిట భగవంతునిలా కనుపించాడు ఏ తల్లి కన్నబిడ్డో! అదృష్టవంతురాలు అలాంటి కొడుకు ఒకడుంటే చాలు! కన్నతల్లి మనసులో పన్నీరు చల్లటానికి 'అమ్మా!' అన్న రాధ పిలుపు విని నెమ్మదిగా లోపల కెళ్ళింది జానకమ్మ

'చూడమ్మా! కొంచెం టీకి నీళ్ళు పెట్టు! నేను రమణత్తా వాళ్ళింటి కెళ్ళి కాసిని పాలు తెస్తాను ఆయన కూర్చున్నారా?' అంది రాధ

"ఆ కూర్చున్నారు కానీ, నువు త్వరగా రా ఆయన్ను ఒక్కర్నీ కూర్చో బెట్టటం బాగుండదు' అని వంటింట్లోకి వెళ్ళిపోయింది జానకమ్మ.

మంచం దగ్గర కొచ్చి ఒకసారి వేణూ ముఖంలోకి చూచి తిరిగి కుర్చీలో కూర్చున్నాడు సుధాకర్

కాసేపట్లో రెండు చేతుల్లో రెండు కప్పుల టీ, తెచ్చి ఒకటి సుధాకర్ కిచ్చి రెండోది వేణుకిచ్చేందుకు అతన్ని లేపింది రాధ

నెమ్మదిగా, ఇటు తిరిగి "వచ్చావా? అక్కా! ఆకలేస్తోందే! అమ్మనడిగితే అన్నం తినకూడదండక్కా!'' అన్నాడు వేణు సుధాకర్ని చూడకుండా.

బ్రెడ్ తెచ్చాను వేణూ! ముందు కొంచెం టీ త్రాగు! అమ్మ రొట్టె కాలుస్తోంది. తిందువుగాని! అంది రాధ.

"నెమ్మదిగా మంచం మీద కూర్చుని టీ త్రాగేందుకు తలెత్తిన అతను సుధాకర్ను చూచి. ఎవరో అర్థం కాక అక్క ముఖంలోకి చూచాడు ప్రశ్నార్థకంగా.

"డాక్టరుగారు వేణూ! నిన్ను చూచేందుకు వచ్చారు '' అంది రాధ.

"నమస్కారం డాక్టరు గారూ!'' వినయంగా రెండు చేతులూ జోడించాడు వేణు

ప్రతి నమస్కారం చేసి .. "ఇపుడెలా ఉంది బాబూ! నీ ఒంట్లో' ప్రేమగా అడిగాడు సుధాకర్.

"గుండెలు మండుతున్నాయి డాక్టరుగారూ ! ఆకలో. మరేమిటో చెప్పలేకుండా ఉన్నాను ఏదో చెప్పలేని బాధ ఒక్కోసారి కడుపులో నొప్పి కూడ వస్తోంది '' నీరసంగా సమాధానం చెప్పాడు వేణు.

"ఎన్నాళ్ళ నుంచి వస్తోందమ్మా.. జ్వరం?'' జానకమ్మను అడిగాడు సుధాకర్

"పదిహేను రోజుల నుంచీ బాబూ! అయినా.. అంతో ఇంతో అని తిరుగుతున్నాడు మరీ నాలుగు రోజుల నుంచీ మూసిన కన్ను తెరవటంలేదు. ఈరోజు కాస్త కళ్ళు తెరచాడు లేచిన దగ్గరనుంచీ ఒకటే గొడవ అన్నమో రామచంద్రా అని ఏం చెయ్యనూ! ఒట్టి మొండిఘటం '' కొడుకువంక ఆప్యాయంగా చూస్తూ.. అంతా వివరించింది జానకమ్మ

"వేణూ కెన్ని సంవత్సరాలండీ!'' అడిగాడు సుధాకర్

"పదిహేడు వెళ్ళి పద్దెనిమిది వస్తుంది రేపు మార్చికి '' నెలతోసహా వివరంగా చెప్పింది జానకమ్మ.

వేణూ పల్స్ చూచి. "సరేనమ్మా! రెండు గంటల కోసారి టెంపరేచర్ చూచి నోట్ చేయండి మందు పంపిస్తాను మళ్ళీ సాయంత్రం వస్తాను. అన్నట్లు మీరు ఆఫీసు కెళ్ళరూ! మరి! ' రాధకేసి తిరిగి అడిగాడు సుధాకర్

"వెళ్తాను! ఇప్పటికే లేటయిపోయింది '' అంది రాధ

'అదేమిటే! అన్నం కూడ తినలేదు ఈ ఒక్క రోజూ సెలవుపెట్టు' అంది జానకమ్మ కంగారుగా.

'బావుందమ్మా! నువు చెప్పేది! నిన్న లేటు! ఈ రోజు పూర్తిగా మానితే ఇంకేమయినా ఉందా! అయినా నాకసలు ఆకలేలేదు అంతగా అయితే రెండింటికి వస్తానులే!' అంది రాధ

'ఒద్దులెండి! ఒక్క రోజు వెళ్ళకపోతే ఏం కొంపలంటుకోవు! నేను చెబుతాలెండి రామంతో, మీతమ్ముడికి జ్వరం అని మరి నే వస్తానూ!' రాధకు మాట్లాడేందుకు అవకాశం ఈయకుండా గబగబా వెళ్ళి కారులో కూర్చున్నాడు సుధాకర్

'మంచిది బాబూ! మీ ఋణం తీర్చుకోలేము దేముడల్లే వచ్చారు.' అంది జానకమ్మ

రాధ ముఖంలోకి చూస్తూ 'వస్తా రాధా !' అన్నాడు కారు స్టార్టు చేస్తూ. సుధాకర్

'నమస్కారమండీ! మామీద దయతో మాఇంటికీ వచ్చారు! మెనీమెనీ థాంక్స్! అంది రాధ చేతులు జోడించి

"నో మెన్షన్ ప్లీజ్ .. అంటూ సాగిపోయాడతను

"ఎంత మంచి మనసు కలవాడో! దేముడల్లే

కొచ్చాడు వేయేళ్ళు వర్ధిల్లాలి'' అంటూ కూతురి ముఖంలోకి చూచింది జానకమ్మ

రాధ గుమ్మాని కానుకుని జాజి పందిరి ఆకుల్లోంచి జారే నీటి బొట్ల వంక చూస్తూ. అలానే నిలుచుండిపోయింది, గుమ్మంలో

''అదేమిటే! అలా నిలుచున్నావూ! పోయి స్నానం చేసిరా! రెండు మెతుకులు తిందువుగానీ!'' అని వంట ఇంట్లోకి వెళ్ళింది జానకమ్మ

ఒక్కసారి బరువుగా నిట్టూర్చి లోపలికెళ్ళింది రాధ

*    *    *

డ్రైవర్ తెచ్చిన పళ్ళబుట్ట చూచి బయటకొచ్చింది రాధ అపుడే కారులోంచి దిగుతున్నాడు సుధాకర్ అతన్ని చూచి 'నమస్కారం!'అంది రాధ ప్రతినమస్కారం చేసి 'వేణూకెలా ఉంది? రాధా!' అన్నాడు సుధాకర్ లోపల కొస్తూ

''అలానే ఉంది డాక్టర్‌గారూ! నాకేమిటో, భయంగా ఉంది రాత్రంతా వూపిరి సలపలేదు, దగ్గుతో ఏం చేయమంటారు? రేపటితో నా లీవు కూడ అయిపోతుంది ఏం చేయనూ?'' గుడ్ల నీరు కుక్కుకుంటున్న రాధను చూచి అప్రయత్నంగా ముందర కొచ్చి తన కర్చీఫ్‌తో ఆమె కన్నీరు తుడిచాడు సుధాకర్

''ఫరవాలేదు రాధా! ఈరోజు ఎక్స్‌రే తీస్తాము నువ్వే భయపడితే ఇక అమ్మగారి సంగతి చెప్పాలా? అన్నట్టు ఆవిడేం చేస్తున్నారు ' అంటూ లోపల కొచ్చాడు సుధాకర్

అతన్ని చూచి జానకమ్మ బావురుమంది, నా బిడ్డను రక్షించు బాబూ! అంటూ

''మరేం ఫర్వాలేదమ్మా! నేనున్నానుగా! ఎందుకంత భయం? వేణూకి త్వరలో నయమైపోతుంది'' అంటూ ఆమె నోదార్చాడతను కాసేపు ఎవరూ మాట్లాడలేదు వేణు మంచానికి దగ్గరగా కుర్చీలాక్కుని ఒక బత్తాయి పండు ఒలిచి పూసలు తీసి నెమ్మదిగా వేణు చేత తినిపించసాగాడు సుధాకర్

# విడిన మబ్బుతెరలు

ఆప్యాయంగా తినిపిస్తున్న అతన్నీ, అమృతంలా తింటున్న తమ్ముడినీ మార్చి మార్చి చూడసాగింది రాధ

'ఏమిటీ ఈ అనుబంధం? ఎందుకతని కింత జాలి తమ మీద? ఎలా తీర్చుకుంటుందతని ఋణం? బలవంతంగా తన చేత శలవు పెట్టించాడు ఆఫీసుకి వేణూకి ఇంజక్షన్లూ, మందులూ కూడ అతనివే ఇంతవరకూ ఒక్క పైసా కూడ ఈయలేదు ఎలా అతనికి డబ్బు లీయటం? పళ్ళూ,రొట్టెలూ కూడా అతనే తెస్తున్నాడు అనవసరంగా ఖర్చు పెడుతున్నాడు తమ కోసం స్నేహితుడుగా పరిచయమైన ఇతను ఆత్మబంధువులా ఆదరిస్తున్నాడు ఒక్కసారి పరిచయానికే అందరి హృదయాల్లో హత్తుకుపోయాడు ఎలా అతన్ని విడదీయటం? రేపటినుంచి తను ఆఫీసుకు వెడుతుంది అమ్మకేం తెలియదు అందుకని హాస్పిటల్లో చేరుస్తానని అంటే? అప్పటికి సగం గొడవ తీరుతుంది మందులూ, ఇంజక్షన్లూ, ఆయన తేనక్కరలేదు. మిగతావి నెమ్మదిగా చూచుకోవచ్చు'

''ఏం రాధా? ఆలోచిస్తున్నావు?'' అన్న సుధాకర్ మాటలకు 'అబ్బే! ఏంలేదు! తమ్ముడి గురించే!' అంది రాధ

''మరేం ఫర్వాలేదు రాధా! కానీ కొద్దిగా అనుమానంగా ఉంది టి బి ఏమో అని అయినా ఫర్వాలేదు అందుకే ఈరోజు ఎక్స్‌రే తీయిస్తాను ఈ విషయం అమ్మగార్కి తెలియనీకు! కంగారు పడతారు'' అన్నాడు సుధాకర్ రాధ కొక్కదానికే వినిపించేటట్టుగా రాధ సరేనన్నట్టుగా తల ఊపింది

వేణు నిద్రపోతున్నాడు ''మరి నే వెళ్ళొస్తానమ్మా! మధ్యాన్నం ఎక్స్‌రే తీయిస్తాను మరేం భయంలేదమ్మా! మీ రనవసరంగా కంగారుపడకండి!'' లంటూ బయటకు నడిచాడు సుధాకర్

''కారెక్కి ఇక వెళ్ళొస్తా రాధా! భయపడకు! అమ్మగార్కి ధైర్యం చెప్పు'' అన్నాడు సుధాకర్

''అలాగె అని అతను వెళ్ళిపోయే దాకా గుమ్మంలో నుల్చుని భారంగా నిట్టూరుస్తూ.. లోపలికెళ్ళింది రాధ.

''రాధా! అన్నం తిందువుగాని! రామ్మా!'' అంది జానకమ్మ ''నా కాకలిగా లెదమ్మా! నువు భోంచేసేయి నేను కాసేపాగి పెట్టుకుతింటాలే!'' అని. వేణు మంచం మీద కూర్చుంది రాధ

కూతురి ముఖంలోకి చూస్తూ గుమ్మంలోనే చతికిలబడింది జానకమ్మ

వేణు! ఆడుతూ పాడుతూ అస్తమానం అల్లరి చేసే వేణు ఎలా అయిపోయాడు? ఏమీ తెలియని వేణు నిశ్చింతంగా నిద్రపోతున్నాడు బక్కచిక్కిన శరీరం బల్లిలా మంచాని కంటుకుపోయింది ఇంజక్షన్లతో అతని కండరాలు తూట్లు పడుతున్నాయి నవ్వుతూ కబుర్లు చెబుతూ. బాధే తెలియకుండా ఇంజక్షన్ చేస్తాడు సుధాకర్. అతనున్నంతసేపూ ఏ బాధా తెలియదు అతను వెళ్ళిన మరుక్షణం ఇంజక్షన్ల బాధ, దగ్గు, గుండె నొప్పి ఊపిరాడనీయవు అతన్ని బాధతో గిలగిలలాడుతూంటే కన్నీళ్ళు కార్చటం మినహా మరేం చేయలేని నిర్భాగ్యులు అతల్లీ బిడ్డలు ఆ కన్నీరే దేముడు వారికిచ్చిన వరం

తమ్ముడి ముఖంలోకి చూస్తూ నెమ్మదిగా అతని ప్రక్కనే పడుకుని నిద్రపోయింది రాధ.

''అన్నం కూడా తినకుండా అలానే నిద్రపోయిన కూతుర్ని చూచి భారంగా నిట్టూర్చింది జానకమ్మ

*    *    *

''సుధా! అన్నానిక రా! బాబూ!'' అంటూ ముందర హాల్లోకి వచ్చింది సుధాకర్ తల్లి అన్నపూర్ణమ్మ


''ఇదుగో! వస్తున్నానమ్మా!'' ఒక్కొక్క రోగినీ ఒక్కోరీతిగా వోదారుస్తూ అనునయిస్తూ తల్లికి సమాధానం చెప్పాడు సుధాకర్ వివిధ ప్రశ్నలతో అతన్ని విసిగిస్తున్నారు రోగులు అందులో పల్లెటూరి ప్రజ మరీను అడిగిందే అడిగి అడిగిందే. అడిగి అతనీ వోర్పునూ సహనాన్ని పరీక్షిస్తున్నారు. అయినా విసుగుకోకుండా వారి ప్రశ్నలకు సమాధానాలిచ్చి వారిని తృప్తిగా పంపేశాడు అందరూ వెళ్ళిపోగానే చేతివాచీ కేసి చూసుకున్నాడు టైము ఒంటి గంట దాటుతోంది తల్లి తన కోసం ఎదురు చూస్తూంటుందని. నెమ్మదిగా లేచి లోపలికెళ్ళాడు సుధాకర్

భోజనానికి కూర్చోబోతున్న అతను కాంపౌండర్ పిలుపు విని మళ్ళీ హాలులోకి వచ్చాడు

'మీకు ఫోన్‌కాల్ వచ్చిందండీ అన్నాడు కాంపౌండర్ రిసీవర్ చేతిలోకి తీసుకుని ''హల్లో! డాక్టర్ సుధాకర్ స్పీకింగ్! ఎవరండీ!'' అన్నాడు సుధాకర్

అవతలి సమాధానం విని కంగారుగా 'వస్తున్నాను రాధా! నువు అక్కడే ఉండు!' అని రిసీవర్ కిందుంచి గబగబా మెడిసిన్ బేగందుకుని షెడ్‌లోకి పరుగెత్తాడు సుధాకర్

కార్లో కూర్చుని స్టార్టు చేయబోతున్న అతన్ని చూచి 'సుధా.. భోంచేసి వెళ్ళకూడదూ!'' అంది



అన్నపూర్ణమ్మ గుమ్మంలో నుల్చుని
'లేదమ్మా! చాలా సీరియస్ కేసు! నేను వెళ్ళక పోతే చేయి జారిపోతుంది! అన్నాని కేముంది? నువు భోంచేసేయమ్మా!'' ఆమె సమాధానం వినకుండానే అతని కారు బర్రున దూసుకుపోయింది

* * *

ఆఫీసు ఆవరణలో కంగారుగా అటూ. ఇటూ తిరుగుతోంది రాధ ఆమెకు ఏడుపు తరువాయిగా ఉంది కళ్ళ వెంట నీరు కారుతూంటే కొనగోటితో తుడుచుకుంటూ బలవంతగా దుఃఖాన్ని దిగమింగుకుంటోంది

వీధిలో కారు ఆగిన చప్పుడు కాగానే పరుగు పరుగున గేటు దగ్గరకు వచ్చింది రాధ. సుధాకర్ కారులోంచి దిగుతున్నాడు. అతన్ని చూడగానే.. అప్పటినుంచీ.. ఆపుకున్న దుఃఖం కట్టలు తెగిన వదిలాగా.. పొంగసాగింది. బావురుమని ఏడుస్తూ రెండుచేతులూ.. ముఖాన కప్పుకున్నః. ఆమెను..ఎలా వోదార్చాలో.. అతని కర్థంకాలేదు.

నెమ్మదిగా.. ఆమె భుజం మీద చేయి వేసి.. దగ్గరకు తీసుకుని.. చేతులు ,ముఖం మీదనుంచీ తీసి ''ఏడవకు! రాధా! మరేం ఫర్వాలేదు! నేను లేనూ! పిచ్చిపిల్లా!' అంటూ ఆమెను నడిపించుకుంటూ వెళ్ళి కారులో కూర్చో బెట్టాడు సుధాకర్.

మరుక్షణం రాధా వాళ్ళ ఇంటి ముందర ఆగింది కారు. రాధా వాళ్ళ ఇంటి పక్కలవాళ్ళతో ఇల్లంతా నిండిపోయింది. అందర్నీ తప్పించుకుని.. లోపల కెళ్ళిన సుధాకర్.. రాధలు బొమ్మల్లా.. అలానే నిలుచుండిపోయారు.

పక్కఇంటి ముసలమ్మ .. అపుడే జానకమ్మ ముఖాన గుడ్డ కప్పుతోంది.

వేణు మంచం మీద స్పృహ తప్పి పడి ఉన్నాడు. అతని మంచం ప్రక్కనే రక్తంతో నిండిన పళ్ళెం ఉంది. నిర్జీవంగా వేణు మంచం ప్రక్కనే పడి ఉంది జానకమ్మ.

''ఉన్న కూతురు కూడా దగ్గర లేకుండా దిక్కు లేని చావు చచ్చిందమ్మా! కొడుకు సరేసరి! ఉండీ లేనట్టే ! ఏమిటో! వెధవ బ్రతుకులు! ప్రొద్దుట నన్ను పిలిచి తన గోడంతా వెళ్ళబోసుకుంది. నిక్షేపంలా ఉంది అపుడు! అందుకే అన్నారు, వాన రాకడా, ప్రాణంపోకడా తెలియదని. ఏదో ఆబిడ్డలిద్దర్నీ పెట్టుకుని గుట్టుగా కాలం వెళ్ళదీస్తోంది. నిజంగా నోట్లో నాలుక లేదంటే నమ్ము! మహా ఇల్లాలు! పిల్లల్ని దిక్కులేనివార్ని చేసిపోయింది. ఏమిటో? పాపం!ఆపిల్ల లేమవుతారో?'' సానుభూతిగా ఉపన్యాసం దంచేసింది ఒక ఇల్లాలు.

అందరూ తలొక మాటా, అంటున్నారు. వారు మాట్లాడుకునేవి గానీ అడిగేవి కానీ, రాధకి వినుపించటంలేదు. ఆమె మనసు గంట కిందట జరిగిన సంఘటనను పదేపదే తలచుకుంటోంది.

నిద్ర పోతున్న తనను లేపి .. అన్నం తిందువు గాని.. లేచి స్నానం చేయమ్మా! పన్నెండు కాటు తోంది.. అని అమ్మ.. వేణు మంచం ప్రక్కనే కూర్చుంది. తను బద్ధంకగా లేచి.. బాత్ రూమ్ లోకి వెళ్ళింది స్నానానికి. తన స్నానం పూర్తి కానే లేదు. కెవ్వున కేక విని.. గబగబా..చీర చుట్టబెట్టుకుని హాల్లోకి పరుగెత్తుకొచ్చింది వేణు గుక్క తిప్పుకోకుండా విపరీతంగా దగ్గుతున్నాడు ఆయాసంతో వాడి గుండెలు అదిరి పడుతున్నాయి ఉన్నట్టుండి వేణు బళుక్కున కక్కాడు దోసెడు రక్తం పళ్ళెంలో పడింది దాన్ని చూడగానే అమ్మ కళ్ళు చెదిరిపోయాయి భయంతో కెవ్వున కేక పెట్టింది ఈ లోపల వేణు స్పృహ తప్పి మంచం మీద వాలిపోయాడు ఏమిటమ్మా? ఏమయింది? అని ఆత్రంగా అడుగుతున్న తనను చూచి 'రాధా! డాక్టరు గార్ని పిలుచుకు రా వేణూ రక్తం కక్కుకున్నాడు త్వరగా!.వెళ్ళు!' అంటూ స్పృహ కోల్పోయింది అమ్మ అంతే! తను ఆఫీసు కొచ్చి.. సుధాకర్‌కి ఫోన్ చేసింది, త్వరగా రమ్మని, ఇంతలో ఈ అనర్థం జరిగిపోయింది


వెక్కివెక్కి ఏడుస్తూ.. జానకమ్మ మీద వాలిపోయింది రాధ ''అమ్మా!'' అంటూ.

ఎటూ తోచక ఏమీ చేయలేక అలా చూస్తూ నిలుచుండి పోయాడు సుధాకర్

''ఏం చేస్తామమ్మా! లే తల్లీ! లే! నీ కోసం కలవరించి కలవరించి పోయిందమ్మా! ఎంత


# కాశ్మీర్ బొకె టాల్కుతో గంటల తరబడి పరిమళవంత ముగాను తాజాగాను వుండండి

పూంవలె తాజాగాను పరిమళంగాను వుండే కాశ్మీర్ బొకె టాల్కు మిమ్మల్ని సువాసనలతో నింపుతుంది. దాని చల్లదనాన్ని, పూలరేకులలాంటి మృదు స్పర్శను, మనోరంజకమైన పరిమళాన్ని మీ చుట్టు ప్రక్కలంతా అనుభవించండి. గంటల తదనంతరం కూడా ఎక్కువ సేపు నిలచే కాశ్మీర్ బొకె టాల్కు పరిమళము పూల మేఘము వలె మిమ్మల్ని ఆవరించినట్లుగా అనుభూతిని పొందుతారు.






కాశ్మీర్ బొకె టాల్కు అత్యుత్తమంగా సౌందర్యపరచే టాల్కు మాత్రమే కాదు. అది బిడ్డలకొరకు కూడా అద్భుతమైనది. మీ ఇద్దరూ ఉపయోగించడం కొరకే పౌడర్ అందుబాటులో ఉంచడం చాలా మేలు.




# కాశ్మీర్ బొకె

పురుషులు అమితంగా ఇష్టపడే పరిమళమైన టాల్కం పౌడరు

కాల్గేట్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

[illegible] [illegible]? ఆ [illegible] సమాధానం లేకుండా బయటకు ఎందుకు పంపాడో? ఆ భగవంతుడు? ఏం చేస్తామమ్మా? అంతా విధి! లేచి. ఆ పిల్లాడి సంగతి చూడండి! అసలే జబ్బు మనిషి. హటాత్తుగా తెలిస్తే. ఇపుడేమన్నా అవచ్చు!'' అంటూన్న ఒక ఇల్లాలి మాటలు విని. సుధాకర్ ఉలిక్కిపడ్డాడు.

* * *

స్వయంగా ఒక పిల్లాడిని కారులోంచి దింపి భుజాన వేసుకొస్తున్న కొడుకుని చూస్తూ బొమ్మలా గుమ్మంలో నిలుచుండి పోయింది అన్నపూర్ణమ్మ.

తల్లిని కూడా గమనించే స్థితిలో లేని సుధాకర్ 'రంగయ్యా!' అని కాంపౌండర్ని పిలుస్తూ లోపలి కెళ్ళాడు అతని వెనుకనే లోపలకు నడిచింది అన్నపూర్ణమ్మ ఆమె కేమీ అర్థం కావటంలేదు సుధాకరెపుడూ పేషంట్లనలా ఇంటికి తీసుకు రాలేదు! అయినా ఎవరీ పిల్లాడు? సుధ తనంత తానే తీసుకువచ్చిన ఈ అబ్బాయెవరో? ఏమీ అర్థంకాక కొడుకు చేసే చర్యలను గమనిస్తూ అలానే ఉండిపోయింది అన్నపూర్ణమ్మ

కాంపౌండర్ సహాయంతో ఒక బెడ్ తయారు చేసి దాని మీద వేణూని పడుకోబెట్టాడు సుధాకర్. వేణూకి స్పృహ రాలేదు అతన్ని జాగ్రత్తగా, చూస్తూండమని కాంపౌండర్‌కి అప్పగించి వెను తిరిగాడు సుధాకర్

'ఏమిటి సుధా! ఇదంతా?' కొడుకు ముఖంలోకి చూస్తూ అడిగింది అన్నపూర్ణమ్మ

''అమ్మా వివరాలన్నీ తర్వాత చెబుతాను చెబుదామనుకుంటూనే అశ్రద్ధ చేశాను క్షమించు! ఇన్నిప్పుడేమీ అడక్కు! కానీ. నాతో ఒక్కసారి

# విడిన [illegible]

రావమ్మా! ఆశగా తల్లి ముఖంలోకి చూస్తూ అడిగాడు సుధాకర్.

''ఎక్కడికి సుధా?'' ఆశ్చర్యంగా అడిగింది అన్నపూర్ణమ్మ

''ఈ బాబు పేరు వేణు! ఇతనికి క్షయ! ఆసంగతి హటాత్తుగా తెలిసి ఇతని తల్లి గుండె ఆగి మరణించింది ఇందాక నాకు ఫోన్ చేసింది ఇతని అక్క ఆయాచితంగా ఆమె పరిచయం అయింది ఎందుకో వారి కుటుంబం చూడగానే నా మనసు అర్థంకాని వేదనతో నిండిపోయింది కడుపు నిండా అన్నంలేక పోయినా కన్నతల్లి ఒడిలో ఆదమరచి నిద్రపోయే ఈ పిల్లల్ని వదలి ఆతల్లి కూడా వెళ్ళిపోయింది బంధువు లెవరూ లేరట! ఆమె పేరు రాధ తల్లి చనిపోయిందని తెలిస్తే వేణు ఏమవుతాడోనని ఇక్కడకు తీసుకువచ్చానమ్మా! రాధ ఒక్కతే ఉందక్కడ! కాస్త నువ్వొచ్చి ధైర్యం చెబితే కొంచెం తేరుకుంటుంది అందుకని ఒక్కసారి రావమ్మా! నా మాట కాదనకు!'' కొడుకు పడే బాధ చూచి ''సరే! పద!'' అంటూ అతని వెనుకే బయటకొచ్చింది అన్నపూర్ణమ్మ

''రంగయ్యా! అతనికి మెలకువ వచ్చి తనెక్కడుందీ తెలుసుకుని కంగారు పడుతాడేమో! ఏవో మాటలు చెప్పి ఒక స్లీపింగ్ టాబ్లెట్ మింగించు! డిస్పెన్సరీకి ఫోన్‌చేసి ఒక నర్సుని రమ్మని చెప్పు!'' అంటూ కార్లో కూర్చున్నాడు సుధాకర్ అతని వెనుకనే వచ్చి తను కూడా కొడుకు ప్రక్కనే కూర్చుంది అన్నపూర్ణమ్మ

కార్లోంచి దిగి గుమ్మంలో అడుగు పెట్టిన అన్నపూర్ణమ్మ జానకమ్మ శవాన్ని చూచి జానీ. అంటూ పెద్ద కేకపెట్టి.. జానకమ్మ మీద వాలి పోయింది తల్లి మీద పడి వెక్కెక్కి ఏడుస్తూన్న రాధ, తల్లి వెనకే వచ్చిన సుధాకర్ ఆ ఇంట్లో ఉన్న ఇరుగుపొరుగువారూ అందరూ అలా, బొమ్మల్లా నిలుచుండి పోయారు

''జానకీ! ఎంత పని చేశావు! జానీ! ఎన్నాళ్ళకు కనుపించావు? నిన్నిలా చూస్తానని కలలో కూడా. అనుకోలేదమ్మా! జానీ! నా వంక చూడవూ! నేనూ జానీ! నీ అనూని! ఒక్కసారి కళ్ళు తెరవ్వూ! నా మాట వినవూ! జానకీ! నా పిచ్చి జానీ!'' అంటూ, జానకమ్మ ముఖాన్ని రెండు చేతులతో పైకెత్తి. మాటి మాటికీ ముద్దు పెట్టు కుంటూ భోరున ఏడుస్తోంది అన్నపూర్ణమ్మ

''ఏమిటిది? అమ్మకేం పిచ్చి పట్టలేదు కదా! తెల్లబోయి అనుకుని చూస్తున్నాడు సుధాకర్

'ఎవరీమె? అమ్మ ఆమెకు తెలుసు కాబోలు! ఎలా ఏడుస్తోందో!' అంత ఏడుపులోనూ ఆమెనే చూస్తూ అలానే ఉండిపోయింది రాధ

''బాబూ! సుధా! ఇలారా! '' ఏడుస్తూ పిలుస్తూన్న తల్లి పిలుపు విని ముందర కొచ్చాడు సుధాకర్

''సుధా! ఈమె ఎవరో తెలుసా? మీ అత్త బాబూ! మీ తండ్రి తోబుట్టువు! పెద్దల పరువు ప్రతిష్ఠల పేరుతో అమానుషంగా బలి అయిన అమాయకపు జీవి అపుడపుడు నేను చెబుతూండేదాన్నే! మీ అత్త ఆదర్శాలు, ఆశలూ! ఆమే! ఈమె! ఒక కంచంలో తిని, ఒక మంచంలో పరుండే మమ్మల్ని విధి, క్రూరంగా విడదీసింది బాబూ! అదంతా ఒకపెద్ద గాథ ''

* * *


'అనూ వో అనూ!' నురగలు కక్కుతూ పరుగెత్తు కొచ్చిన జానకి గుమ్మంలోనే ఆగిపోయింది అత్తను చూచి

''ఏం? ఎందుకు జానీ! అనూ నిద్రపోతోంది! ఏం కావాలి? అంది'' అన్నపూర్ణమ్మ తల్లి దానమ్మ.

''ఏం లేదత్తా! ఆడుకుందామనీ!'' నసుగుతూ. గుమ్మంలోనే నుల్చుంది జానకి ''లోపలి కెళ్ళి, లేపమ్మా! ఎండలో తిరుగుతూందని నేనే పడుకోమన్నాను ఇపుడు కొద్దిగా చల్లబడిందిగా! జాగ్రత్త! చెరువుల కేసి వెళ్ళకండేం?'' అన్న అత్త మాటలకు. అలాగే అత్తా అంటూ హుషారుగా ఇంట్లోకి దూసుకుపోయింది జానకి

గదిలోకి పోబోయిన జానకి తన జడ నెవరో పట్టుకు గుంజటం చూచి గబుక్కున వెనక్కు తిరిగింది తలుపు వెనక దాక్కున్న రామం చంగున బయటకొచ్చాడు అతన్ని చూచి ఒణికిపోయింది జానకి ఏం? అనూని పిలవటాని కొచ్చావా? నన్ను పిలువక్కర్లేదూ! అయినా నువు పిలిచే దేమిటిదే! నేనే సమయానికి వచ్చి అన్నీ స్వాహా చేయకపోతేనా. నా పేరు రామం కానేకాదు! ఏం? అర్థమయిందా? వస్తా మరీ! అంటూ ఆమె నెత్తి మీద ఒక మొట్టికాయ వేసి తుర్రున బయటకు పరుగెత్తాడు రామం నెమ్మదిగా తల తడుముకుంటూ లోపలకు నడిచింది జానకి.

(ఇంకా వుంది)



పెద్దకథ

# విడిన మబ్బుతెరలు

## తాళ్లూరి భాగ్యలక్ష్మి

( గత సంచిక తరువాయి )

"అమ్మా! మీ అన్నయ్య వచ్చి మన ఆటపాడు చేస్తానని చెప్పాడే ఇందాక' అంది జానకి వంట పాత్రలన్నీ మామిడి చెట్టు కింద పరుస్తూ.

"ఏడిశాడు, వాడేమన్నాచేస్తే ఈరోజు నాన్నకు చెప్పేదీ ఖాయం! నాన్న తాట ఒలిచేదీ ఖాయం" ఇత్తాని గింజల తొక్క ఒలుస్తూ గర్వంగా సమాధానం చెప్పింది అన్నపూర్ణ

'ఒరేరంగా! రెండు మామిడి కాయలు కోసియ్యరా' చెట్లకు కుదుళ్ళు త్రవ్వి నీరుపడుతున్న రంగడిని అడిగింది అన్నపూర్ణ

"చిన్నమ్మాయి గోరు నాకు బోయినం పెడతా నంటే రెండేంటి నాలుగిత్తా' కంపిగా దులిపి పడుముకి చుట్టు కుంటూ అన్నాడు రంగడు

'అంతేలేరా! మిగిలింది, నగిలింది అంతా నీకేలే! లేకపోనుకు కాక పోతే ఇంకెవరికి పెడతాంరా'

'చే రేమో ఇంత తింటారేమో! కదే జానీ'అమ్మ రోజు పనిమనిషిదగ్గర ఒప్పగించే పాఠం అంతా అన్నపూర్ణకు కంఠతా ఒచ్చు అందుకే తడుముకో కుండా అనేసింగి నావసానిలాగ

'అవునవును' అంటూ తలూపింది జానకి రంగడు నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు

అన్నాలాటలో వంటంతా పూర్తయి పోయింది బుల్లి బుల్లి బొమ్మల సామానంతా క్రిందపరచి వాటిల్లో భోజనాలు సిద్ధం చేశారిద్దరూ తమాషిగా అమ్మా నాన్నలాడుకునే మాటలన్నీ ఒకరి కొకరు చెప్పుకుంటూ బొమ్మలకు చీరలు కడుతున్నారు

'మగ పెళ్ళివారెవరో ఇంతకీ' అన్నమాటలు విని ఇద్దరూ ఉలిక పడ్డారు

చెట్టు మీదగా క్రిందకు వాలిన పెద్దకొమ్మ మీద కూర్చుని రెండు కాళ్ళూ క్రిందకుజారేసి దర్జాగా నూస్తున్నాడు రామం అతన్ని చూడగానే భయంతో ఒణికి పోయింది జానకి

అప్పటిదాకా అన్నగారువచ్చి ఆటపాడుచేస్తే తండ్రితో చెబుతానని బెదిరించిన అన్నపూర్ణ ఆ డాబుమాటలన్నీ వాడు విన్నాడేమో... ఏం చేస్తాడో అని భయం భయంగా అతనివంక చూడసాగింది

"ఏమే! నాన్నతో చెబుతావా? చెప్పు నాకేం భయమనుకున్నావా? నేనూ చెబుతాను! మీరు ఎండలో తోటలో కెళ్ళి ఆడతూన్నారని " గర్వంగా జానకి ముఖంలోకి చూస్తూ అన్నాడు రామం

"ఒరే అన్నాయ్! నేను చెప్పనుగా! రా! అన్నం పెడతాం మాఆట పాడు చేయకురా, కావాలంటే నువ్వూ ఆడు" దీనంగా అన్నవంక చూస్తూ అడిగింది అన్నపూర్ణ

"అయితే ఆగు వేణూని కూడా పిలుచుకువస్తా" రివ్వున తూనీగలాగా పరుగెత్తాడు రామం

"వెళ్ళినంత త్వరగానూ పరుగెత్తుకొచ్చాడు వేణూ చేయిపుచ్చుకుని రామం వేణూని చూచి సంతోషంగా లేచినుంచున్నారు స్నేహితురాళ్ళిద్దరూ

'రా వేణూబావా రా! నిన్ను పిలువలేదని కోప మొచ్చిందా ? చెప్పు' అతని చేయిపట్టుకుని చెట్టు దగ్గరకు తీసుకువస్తూ అడిగింది అన్నపూర్ణ

"లేదు! నాకసలు మీరాడుతున్నట్లే తెలియదు లేకపోతే నేనే వచ్చే వాడిని" అంటూ చెట్టు మొదట్లో చతికిల పడ్డాడు వేణు

అన్నపూర్ణ వేణు కెదురు వెళ్ళి తీసుకొచ్చినట్లుగా జానకికూడా తనను తీసుకెడుతుందేమో అని ఆశగా నిల్చున్నాడు రామం ఎంతసేపటికీ ఎదురు రావటం లేదు సరికదా, కనీసం రమ్మన్నా పిలువలేదు జానకి అతని పేరు వింటేనే సింహస్వప్నం అతను ఎదురుగా ఉంటే ఆమె వేట గానివలలో చిక్కిన లేడి పిల్లలా బెదిరిపోతుంది "ఎందుకు జానీ? మావాడంటే అంతభయం రేపు పెళ్ళయితే కాపురమెట్లా చేస్తావుమరి!"అని రావమ్మ అంటే భయం భయంగా అత్తముఖంలోకి చూసేది జానకి

"జానీ! నువ్వూ, అన్నయ్యా ఒకటి నేనూ బావా ఒకటి. ఏం? సరేనా" అంది అన్నపూర్ణ.

"బెదురుతూ రామం కళ్ళకేసి చూసింది జానకి. నిశితంగా తన్నే పరిశీలిస్తున్న అతన్ని చూచి ఉలిక్కిపడి తలత్రిప్పేసుకుంది అప్పటిదాకా బొమ్మలపెళ్ళి చేయాలన్న ఉత్సాహమంతా అడుగంటిపోయింది. 'అసలు ఆడాలనే లేదు ఆడకపోతే రామం ఏం చేస్తాడో' అని భయంతో నిలుచుండి పోయింది

"ఏం జానీ చెప్పు త్వరగా!' అంటూన్న అమ్మాకేసి తిరిగి సరేనన్నట్లుగా తలూపింది జానకి. ఆదర్శ వంతమైన ఆలూమగలుగా అన్నపూర్ణా, వేణూలు అమరిపోయారు

అడుగడుగునా ఆటంకాలతో అసహనంతో కాపురం సాగించే దంపతులకు ఉదాహరణ, జానకీ రామంలు

* * *

పెళ్లి పందిరి పచ్చని ఆకులతో, మెర్క్యురీ బల్బుల కాంతితో ధగధగ లాడిపోతోంది పట్టు చీరల గరగరలూ, సెంటూ, అత్తరుల ఘుమ, ఘుమలతో పందిరంతా మహా సందడిగా ఉంది ఎవరికి వారే ఏదో పెద్ద బరువు మోస్తున్నట్లుగా ఫీలవుతున్నారు జానకి తల్లీ, అన్నపూర్ణతల్లీ, హడావిడిగా తిరుగుతున్నారు రావమ్మగారు ఓసారి పెళ్ళికూతురున్న గదిలోకి తొంగి చూచింది జానకీ, అన్నపూర్ణ లిద్దరూ, చాప మీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు పచ్చగా ఉన్న అన్నపూర్ణ ముఖానికి ఆ బుగ్గన చుక్క మరింత అందంతెచ్చిపెటింది కాటుక కళ్ళు తమాషాగా అటూ, ఇటూ త్రిప్పుతూ ఉత్సాహంగా కబుర్లు చెబుతోంది. ఆమెచెప్పేదేమీ జానకికి వినిపించటంలేదు ఏదో ఆలోచిస్తూ అన్నపూర్ణ చెప్పే మాటలకు ఊఁ కొడుతోంది అపుడపుడు అటూ ఇటూ చూస్తుంది. ఉత్సాహంగా కబుర్లు చెప్పే అన్నపూర్ణ ఇవేమీ గమనించే స్థితిలో లేదు

"అబ్బ అమ్మా! నిద్రవస్తోందే" బద్ధకంగా ఒళ్ళు విరుస్తూ అంది జానకి

"అవునమ్మా, తెల్లవారు జామునే లేవాలి మళ్ళీ. పడుకోండి తర్వాత నిద్రే ఉండదు " నవ్వుతూ చెప్పి బయట కెళ్ళిపోయింది రావమ్మ

ఒకళ్ళ ముఖమొకరు చూచుకుని నవ్వుకున్నారు. ప్రత్తిమంగా తెచ్చి పెట్టుకున్నట్లుగా ఉంది జానకి నవ్వు అదేమీ గమనించేట్లులేదు అన్నపూర్ణ. ఆమెమనస్సంతా వేణు చుట్టూ పరిభ్రమిస్తోంది భ్రమరంలా నెమ్మదిగా ఆచాపమీదే ఒరిగారిద్దరూ.

* *

"ప్రియమైన అమ్మా!

నిన్ను ఒదిలి వెళ్ళిపోతున్నాను విన్నేమిటే ఎల్లరు ముద్దుగా పెంచిన అమ్మానాన్నలనూ, అపురూపంగా చూచుకునే అత్తయ్యనూ, ప్రాణ సమానంగా చూచుకునే నిన్నూకూడ వదలి వెళ్లి పోతున్నాను ఆడపిల్లను—సాహసం చేస్తున్నాను. నిజమే! ఏం చేయనూ! నాకీ పెళ్లి ఇష్టంలేదు అమ్మా నీకు కోపమొస్తుందేమో నిజంగానే నాకు మీఅన్నయ్యంటే ఇష్టంలేదు!! అతనిపేరు తలచుకుంటేనే నాకు భయమేస్తుంది అతన్ని చూస్తే నాకేభావం కలుగదు మొదటినుంచి మా ఇద్దరిస్సి వ్యతిరేక స్వభావాలే! మాకు పొత్తు కుదురదు. అమ్మకి ఎన్నో విధాల నచ్చ చెప్పాను వినలేదు. సిగ్గువిడిచి నాన్నకు చెప్పాను చిన్నపిల్లనని నామాట తోసేశారు ఆఖరుకి అమ్మా మీ అన్నయ్యకు కూడా చెప్పాను..తనంటే.. నాకిష్టం లేదని అయితే వాడు

చెప్పటమెందుకూ, మీ అమ్మా, నాన్నలకు చెప్పకో! అయినా నీకిష్టం లేకపోయినా నువ్వంటే నాకిష్టమే! మరి నేవస్తా'' అని వెళ్ళిపోయాడు మీ అన్నయ్య

ఇంక నాకేం తోచలేదు ఇదొక్కటేమార్గం చావాలనే ఉద్దేశం లేదు ధైర్యంగా బ్రతుకగలను నీతిగా బ్రతుకగలిగినన్నాళ్ళూ బ్రతుకుతాను ఆతర్వాత సరే పరి ప్రస్తుతం నానగలే నాకాధారం ఈ ఉత్తరం ముందర ఎవరికీ చూపించకు మీ జీవితం నాశనం చేసిన దాన్నవుతాను మీపెళ్ళి అయాక చూపించు ఇపుడు నీకేమీ తెలియనట్లే నటించు! ఎవరెంత వీచంగా ఆలోచించినా అన్నయ్యమటుకు నాగురించి చెడ్డగా ఆలోచించడు, ఆలోచించలేడు నీ జానీ మనసు నీకు తెలియదూ నువ్వూ అన్నయ్యా మఖసంతోషాలతో వెయ్యేళ్ళు వర్ధిల్లండి

అనూ నన్ను మర్చిపోకు తోబుట్టువులులేని మనం, తోబుట్టువులలానే మసిలాము ఒకర్నివిడిచి ఒకరం క్షణమయినా ఉండలేదు నేను దూరంగా ఉన్నా నామనసెపుడూ నీదగ్గరే ఉంటుంది మర్చిపోకు

అనూ! నీ ఉంగరం నేను తీసుకుని నా ఉంగరం నీకుపెట్టాను అవే మన జ్ఞాపక చిహ్నాలు ఉంటా! తప్పులుంటే మన్నించు అన్నయ్య బాధపడ్తాడేమో, తర్వాత చెప్పు అర్థం చేసుకోగలడు అవకాశం ఉంటే నాకు సరిపడే జోడుని. నేనే వెతుక్కుంటాను లేకపోయినా ఫర్వాలేదు ఒంటిగానే బ్రతుకుతాను

నీ జాని'

* * *

''పెళ్ళికూతురు లేదర్రా! పెళ్ళికూతురులేదు'' ఎక్కడ విన్నా ఇవే మాటలు పందిరంతా మారుమ్రోగుతోంది 'ఒకే మారు రెండుపెళ్ళిళ్ళు చేయాలనుకుంటే ఇదేమిటి? ఇంతకీ ఏపెళ్ళికూతురు?''

''అదే, రావమ్మ కాబోయే కోడలు జానకి'' అమ్మలక్కల మాటలతో పందిరంతా మారుమ్రోగుతోంది

జానకి తల్లి హృదయ విదారకంగా ఏడుస్తోంది అందరూ తలోకరకంగా మాట్లాడుతున్నారు కొందరు యువకుల సైకిళ్ల మీద పలుదైపులకు పరుగెత్తారు

''ఎవరితోనో లేచిపోయి ఉంటుంది అయినా ఈకాలపు పిల్లలు మరీ బరితెగించి పోయారు మాకాలంలో గడప దాటేవాళ్లంకాదు మావాళ్ళు అయిదేళ్ళకే పెళ్ళిళ్ళు చేసేవారు కుంటివాడయినా, గుడ్డివాడయినా నోరు మెదిపే వారం కాదు పెద్దవాళ్లెంత చెబితే అంత అంతేకానీ, ఇలాంటివి మేమెరగం తల్లి! అయినా ఆపిల్లాడికేం తక్కువ? ముక్కొంకరా? మూతొంకరా? నిక్షేపంలా ఉంటేనూ! పోనీ ఆఏడుపేదో మొదటే ఏడవకూడదూ, అందరూ మొదటినుంచీ అనుకున్న సంబంధమేగా! ఏమోనమ్మా, ఎవరన్నా చెప్పే రోజులా ఏమన్నానా? మాదుల్లాటి మాటలు విసురుతూ మధ్య మధ్య మోటుగా సరసాలాడుకుంటున్నారు అమ్మలక్కలు

''కూతురు పోయిన బాధకంటే ఈబాధ అధికమైంది జానకి తల్లికి. చెవులు రెండూ మూసుకుని, మారుమూల గదిలోకూర్చుని కుళ్ళికుళ్ళి ఏడుపసాగిందామె

జానకి తండ్రి కూతురిమీద కారాలు మిరియాలు నూర సాగారు నిజంగా అపుడు జానకే ఎదురుగా ఉండి ఉంటే కత్తికో కండగా నరికేవారు

అన్నపూర్ణ తనగదిలో కూర్చుని జానకివ్రాసిన ఉత్తరం గూర్చి చెప్పటమా? మానటమా? అని సందిగ్ధంలో పడిపోయింది ఆమెకేం తోచటంలేదు నిజం చెబితే అపురూపంగా నిర్మించుకున్న తన గాలి మేడలన్నీ ఒక్కసారిగా కూలిపోగలవు ఏం చేయాలో తోచక అలానే ఉండిపోయిందామె

తలుపు మూశారు వారి ముఖాలు చూచేసరికి అన్నపూర్ణ పైప్రాణాలు పైనే పోయాయి ఆమె గజగజా వణికి పోసాగింది

'అన్నపూర్ణా' తండ్రికేకతో ఆగది దద్దరిల్లిపోయింది భయంతో తల్లి చాటుగా లేచి నుల్చుంది

''ఎందుకలా గొంతు చించుకుంటారు? అదేం చేసింది మధ్య— కాస్త నెమ్మదిగా మాట్లాడండి. అనవసరంగా ఉద్రేకం తెచ్చుకోకండి ఇప్పటికే నలుగురిలో నవ్వులపాలయ్యాము అదిచాలు ఈపెళ్ళి అన్నా చేస్తే కాస్త తలెత్తుకోవచ్చు అను నయంగా కర్తవ్యం బోధించింది, రావమ్మభర్తకు.



''ఎంతపని చేసింది జానీ? కనీసం తనతో మాట మాత్రంగా అన్నా అన్నయ్య మనసు మార్చేది అన్నయ్యమటుకూ ఇష్టంలేని మనువు చేసుకుని ఏం సుఖపడ్తాడు? అంత ఆలోచనారహితుడైపోయాడేం మరీను— వివాహం అంటే బొమ్మలాటకాదు? వేయేళ్ళపంట ఆలోచిస్తూ కూర్చున్న ఆమె తలుపు దభాలున తోసిన చప్పుడుకి, ఉలిక్కిపడి గుమ్మంకేసి చూసింది

''తల్లి రావమ్మా, కాబోయే అత్తగారూ, జానకి తల్లి అయిన సుందరమ్మా లోపలకొచ్చారు వారి వెనుకే కాబోయే వియ్యంకులిద్దరూ లోపలకొచ్చి

మనస్సులోని బాధను సాధ్యమయినంతవరకూ కప్పిపుచ్చుకుంటూ స్వరాన్ని మృదువుగా మార్చ యత్నిస్తూ ''చెప్పు! తల్లీ! నీకు వేణూ అంటే ఇష్టమేనా? మీ ఇష్టాఇష్టాలు కనుక్కోకుండా ఈ పెళ్ళి నిర్ణయించినందులకు మాకు బాగా బుద్ధి చెప్పింది జానకి ఏదో, వెర్రి వెర్రి ఆలోచనలతో అస్తమానం కలిసి మెలిసి తిరిగే మిమ్మల్ని చూచి ఈడూ, జోడూ చక్కగా కుదిరిందని, పిల్లలు కళ్ల ముందర తిరుగాడుతారని ఉద్దేశంతో ఈ ముహూర్తం నిర్ణయించాము చాలా తప్పుపని చేశాము. అభం శుభం తెలియని పిల్లలుగా మిమ్మల్నూహించు

కుని చాలా పొరపాటు చేశాము అంతేకానీ అన్నీ తెలిసీ మీ బాగోగులు మీరే చూచుకునే శక్తివచ్చిందని గ్రహించలేక పోయాము దయచేసి నువ్వన్నా నిజం చెప్పు ఇప్పటికే మా తలలు భూమిలోకి క్రుంగి పోతున్నాయి అందరి పరువు ప్రతిష్టలనూ బజార్లో పెట్టి తనదారి తను చూచుకుంది జానకి జానకి అంతపని చేస్తుందని కలలో కూడా అనుకోలేదు" బాధగా జుట్టు పీక్కుంటూ కూతురి ముఖం చూస్తూ అడిగాడు అన్నపూర్ణ తండ్రి

అన్నపూర్ణ అందరి ముఖాల్లోకి పరీక్షగా చూసింది జానకి తలిదండ్రులు తప్పుచేసినట్లుగా తలలు వంచుకున్నారు వారు పడే బాధచూచి నిజం చెప్పేద్దామా? అనిపించింది కానీ వెంటనే జానకి ఉత్తరంలో మాటలే పదేపదే జ్ఞప్తికి వస్తున్నాయి ఏం చేయలేని నిస్సహాయతతో తల్లి ముఖంలోకి చూస్తూ అలానే ఉండిపోయింది అన్నపూర్ణ

"ఫర్వాలేదు చెప్పమ్మా! నీకిష్టం లేదూ! మా వేణూ అంటే" ఆత్రంగా అడుగుతున్న అత్త ముఖంలోకి చూసింది అన్నపూర్ణ ఆమె మనస్సు బాధగా మూలిగింది

"నాకిష్టమే అత్తా! బావ అంటే!" అంది తల వంచుకుని అందరి కళ్ళూ సంతోషంగా మెరిసి మరుక్షణంలోనే మామూలుగా అయిపోయాయి

"అయితే త్వరగా తెమలండి! ముహూర్తం టైమయిపోతోంది" హడావిడిగా మొగవాళ్ళిద్దరూ బయట కెళ్ళి పోయారు

హాలాహలాన్ని కడుపులో దాచుకుని అమృతాన్ని పెదవులపై పూసుకుని పెళ్ళికూతుర్ని ముస్తాబు చేయటం లో మునిగి పోయారు తల్లులిద్దరూ

*   *   *

విసుగూ విరామమూ లేకుండా ఘోరువ, మ్రోగుతున్న కాలింగ్ బెల్ మోతవిని ఉలిక్కిపడి లేచి, టేబులు మీద గడియారం కేసి చూసింది అన్నపూర్ణ

# విడిన మబ్బు తెరలు

"నాలుగు దాటుతోంది అబ్బా! అనుకుని నెమ్మదిగా బద్ధకంగా ఒళ్ళువిరుచుకుంది అన్నపూర్ణ

"అనూ! అనూ! హో అనూ! అనుక్షణం చెవుల్లో గింగుర్లెత్తే ఆ సుపరిచిత కంఠధ్వని విని ఉలిక్కిపడి మంచంమీద నుంచి క్రిందకురికింది అన్నపూర్ణ

తలుపుతెరచి.. ఎదురుగా నులుచున్న వ్యక్తులిద్దర్నీ చూచి మరింత తెల్లబోయింది అన్నపూర్ణ "నేను జానీని అనూ! మరచిపోయావా?" పకపకా నవ్వుతూ అన్నపూర్ణను తీసుకొని లోపలకొచ్చింది జానకి ఆమె వెనుకే లోపలకొచ్చాడు ఆ అపరిచితవ్యక్తి

"ఇతను రఘునాథ్ అనీ మేమిద్దరం ఒకే చోట పనిచేసేవారం ఆయన బి ఏ పాసయారు ప్రస్తుతం మేమిద్దరం దంపతులం, మీ అతిథులం తెలిసిందా?" గలగలా నవ్వుతూ అతన్ని పరిచయం చేసింది జానకి ఆమె ధోరణికి అతను సిగ్గుపడి పోయాడు

"అతనెప్పుడూ అంతేలెండి! రండి! ఇలా కూర్చోండి" గౌరవంగా కుర్చీ చూపింది అన్నపూర్ణ అతను మౌనంగా కూర్చున్నాడు

"జానీ ఇపుడే వస్తా!" అని వంటింట్లోకి వెళ్ళింది కాఫీ నీళ్ళు పడేసేందుకు

ఆమె వెనుకే వంటి ఇంటి గుమ్మందాకా వెళ్ళి టక్కుమని ఆగిపోయింది జానకి

"ఏం జానీ ఆగిపోయావేం? లోపలకురా" అంది అన్నపూర్ణ జానకి ధోరణికి వింతగా చూస్తూ

"అబ్బే ఎందుకులే అనూ! ప్రస్తుతం మేము మనకులం కాదు!" నదురూ బెదురూ లేక జవాబు చెప్పింది జానకి

ఉలిక్కిపడింది అన్నపూర్ణ "ఏం అనూ! ఆశ్చర్యంగా ఉందా? ఈ జానకి మరీ ఇంత బరితెగించిపోయిందేమిటి?" అని, ఇంకా నవ్వుతూనే అడిగింది జానకి ఆమెకు ఏం జవాబు చెప్పాలో అర్థం కాలేదు జానకి వంక గుడ్లప్పగించి చూస్తూండిపోయింది, అలాగే


"నిజం అనూ! ఆయన బ్రాహ్మలుకారు రాజులు ఒంటరిగానే బ్రతుకుదామనుకున్నాను కానీ ఈ సంఘం నన్ను బ్రతుకనిచ్చేట్లు లేదు అనుక్షణం ఎవరో ఒకరు వెంటపడేవారు ఆఫీసులో పరేసరి అందరూ నావంక చూస్తూ చూపిస్తు గుసగుసలాడేవారు ఎటొచ్చీ ఎవరి విషయమూ పట్టించుకోకుండా, తనపని తాను చేసుకునే వారొక్కరే ఆయనే రఘు! ఆఫీసులో నేను పడేబాధ చూచి ఒకరోజు ఆయనే పలుకరించారు 'ఎవరేమన్నా బాధపడవద్దు' అని"

"సహృదయతతో, పలుకరించే ఆయన్ను చూచి నా మనస్సు పొంగిపోయింది ఎక్కడకు వెళ్ళినా ఇద్దరం కలిసే వెళ్ళేవారం. ఇంకేం? మా గురించి కావలసినంత కాలక్షేపం ఆఫీసులో

"ఒకరోజు బాస్ మా ఇద్దర్నీ పిలిచి ఆ కథలగురించి ఇంతదాకా వచ్చాక ఇంకేం ఫర్వాలేదని అదంతా నిజమేననీ, మేమిద్దరం త్వరలో వివాహం చేసుకోబోతున్నామని చెప్పేశాం ఆరోజే రిజిష్టర్ మారేజి చేసుకున్నాం నేను మిసెస్ రఘునాథయ్యాను. ఇది జరిగి రెండేళ్ళయింది అప్పటినుంచీ నిన్ను చూడాలనీ ఇంటికి రావాలనీ ఎన్నోసార్లు అనుకున్నాను కానీ అక్కడికొచ్చాక నాకు జరిగే సన్మానం ఏమిటో బాగా తెలుసు అందుకే ఎంతగా నిన్ను చూడాలని మనసు పీకుతున్నా నిగ్రహించుకుని కాలం వెళ్ళబుచ్చాను నేనుపడే బాధచూచి. ఆయనకూడ ఎంతో బాధపడేవారు నేను తన మూలానే అందరికీ దూరం అయానని నిన్ను చూడలేదనే బాధతప్ప నాకింకేకొరతా లేదు మూడుపూవులూ ఆరుకాయలుగా సాగుతున్నది మా సంసారం మీరీ వూరువచ్చారని తెలిసి నీ అడ్రస్‌కోసం పరితపించి పోయాను చివరకు ఆయనే ఎలానో మీఅడ్రస్ తెలుసుకున్నారు ఇద్దరం వచ్చేశాం ఎవరేమన్నా అనురాగంతో ఆదరించే నీ వున్నావని సాకంతో ధైర్యం చేసిందానికి నేనెపుడూ పశ్చాత్తాపపడను పడేరోజు వస్తే నీకంట అనకే పడను" జానీ, అన్న పిలుపుతో తను చెప్పేదంతా ఆపి హాల్లోకి వెళ్ళింది జానకి

అన్నపూర్ణ తల తిరిగిపోతూంది ఏమిటిది? జానకి ఎంతపనిచేసింది కులం గోత్రం సరిపడని ఒక అన్యకులస్తుని పెళ్ళాడింది కొత్త మోజులో బాగానే ఉండవచ్చు కానీ కానీ జీవితాంతం. అతను మాటనిలబెట్టుకుంటాడా? ఎందుకంత ఆలోచన లేకుండా చేసింది? ఎంతో తెలివికలదని అనుకునే జానకి అనుకోకుండా ఒక మాయాజాలంలో చిక్కుకుపోయింది భగవాన్! నా జానీని రక్షించు! రెండుచేతులెత్తి మందిరంలోని విగ్రహానికు. నమస్కరించింది అన్నపూర్ణ

కాఫీచేసి హాల్లోకి వచ్చింది రఘూకీ, జానికీ, చెరోకప్పు ఇచ్చి తనుకూడా ఒకకప్పు తెచ్చుకుని అక్కడే హో కుర్చీలో చతికిలబడి రఘూకేసి పరీక్షగా చూడసాగింది



తెల్లనిబట్టలతో [illegible] నిగ్రహించలేకపోయింది. [illegible] చూడటానికి చాలా అందంగా ఉన్నాడతను. నొక్కుల నొక్కులుగా ఉన్నజుట్టు రింగులు తిరిగి అతని ముఖం మీదపడి అతనికో వింత అందాన్నిస్తోంది పాపపుణ్యాలెరుగని పసిపాప ముఖంలా అమాయకంగా పాలుగారుతూ ఉంటదతని ముఖం ఏపాపమూ చేయనట్లుగా నిండుగా నవ్వుతున్నాయతని కళ్ళు

అతనివంకే పరీక్షగా చూస్తూ ఫర్వాలేదు జానీ మంచివరుడనే ఎన్నుకుంది అతను నిజంగా జానీని ఈ జన్మలో మోసం చేయలేడు కులం తక్కువైనా, గుణం తక్కువైనట్లు లేదతని రూపం పోనీలే! జానీ, పదికాలాలపాటు చల్లగా ఉండాలి అదే తను కోరుకునేది

"అన్నయ్య ఇంకా ఇంటికి రాలేదేం?" అన్న జానకి మాటలతో ఈలోకంలోకి వచ్చింది అన్నపూర్ణ

"లేదు జానీ! ఈ మధ్య సొంతంగా ప్రాక్టీసు పెట్టారు అందుకే ఆలస్యంగా ఉంటుందని ఈ పూర్వో డిస్పెన్సరీ తెరచారు ప్రస్తుతం బాగానేఉంది రాత్రి ఎనిమిది, తొమ్మిది గంటల మధ్య వస్తారు పగలంతా హాస్పిటల్లోనే సరిపోతుంది" అంది అన్నపూర్ణ

"అయితే, మరి అన్నయ్య వచ్చాక నేను వచ్చి, వెళ్ళినట్లు చెప్పు బహుశః అన్నయ్యకు కూడా నామీద కోపమొచ్చి ఉంటుంది క్షమించమన్నానని చెప్పు" అంది జానకి

"ఇదేమిటే [illegible] వచ్చేదాకా ఉండరాదూ! అప్పుడే వెళ్ళిపోతావా?" [illegible] అడిగింది అన్నపూర్ణ

"[illegible]! [illegible] [illegible] దర్శనం చేసుకుంటాము [illegible] ఉన్నాయి [illegible]" అంటూ లేచి [illegible] రఘు

# విడిన మనుష్య తెరలు

ఇంకేమీ అనలేక మవునంగా గుమ్మంలో నిల్చున్నది అన్నపూర్ణ మరి వస్తాను వదినా, అంటూ రఘుతో సాగిపోయింది జానకి

బరువుగా నిట్టూర్చింది అన్నపూర్ణ

*     *     *

"తలుపు తట్టబోయిన రఘూ లోపల మాటలు విని గుమ్మంలోనే నిలిచిపోయాడు ఏమన్నట్లుగా భర్తవంక చూసింది జానకి నువ్వే విను, అని నెమ్మదిగా ప్రక్కకు జరిగాడతను ముందరకొచ్చిన జానకి అలానే నిలుచుండిపోయింది ఆమె ముఖాన కత్తి వాటుకి నెత్తురుబొట్టు లేదు నిర్ఘాంతపడి అలానే నిర్జీవంగా నిలుచుండి పోయింది

"అదేమండీ పాపం! జాని ఎంతో ఆశతో మనింటికి వచ్చింది ఆమెను అవమానించలేకపోయాను అయినా ఆమె చేసిందేమీ తప్పుకాదు ఆమె అంతట ఆమె చెప్పినా అర్థం చేసుకోలేక ఆమెను రెచ్చగొట్టారు అందులో జానకి తప్పేముంది ఇష్టంలేని పెళ్ళి చేసుకునేకన్నా ఇదే నయం అయినా మనసిచ్చి పుచ్చుకుని హాయిగా పెళ్ళి చేసుకున్నారు అన్యోన్యంగా ఉంటున్నారు అతను కూడా మీరూహిస్తున్నంత దుర్మార్గుడుకాడు అందరిలాగే మనం కూడా వాళ్ళను హీనంగా చూస్తామా? చెప్పండి!"

"నోర్ముయ్! నీపాటి ఆలోచనా జ్ఞానం నాకు లేకపోలేదు కనిపెంచిన తల్లితండ్రుల పరువు ప్రతిష్ఠలతో సంబంధం లేకుండా తన స్వార్థం కోసం ఆ ముసలి ప్రాణాలను బలి తీసుకున్న ఆ నీచురాలికోసం నాకెం నీతులు బోధించక్కర్లేదు అంత ఇష్టంలేకపోతే నేనేమయి పోయాను? చచ్చిపోయానా? తోడబుట్టిన వాడున్నాడనీ, తన రక్తంలో రక్తం, కండలోకండ అయిన అన్నయ్య ప్రాణాలయినా తీసి అరచేతిలో పెట్టే అన్నయ్య ఉన్నాడన్న ఆలోచనైనా ఉందా? కనీసం మాత్రంగానైనా నాతో అనుంటే నేనేమయినా చేసేవాడిని, నన్నక్కరలేదనుకున్న దానికి నేనూ లేను. అది ఈసారి ఈగడప త్రొక్కిందంటే తిరిగి నట్టి జన్మలో చూడవు! దానిపోకతో కుమిలి కుమిలి చనిపోయిన అమ్మా నాన్నలకు నేను ద్రోహం చేయలేను పండులాంటి సంసారాన్ని బుగ్గిపాలు చేసిన ఆ పాపిష్ఠురాలి ముఖాన్ని నేను చూడను, చూడలేను జాగ్రత్త! నేను చెప్పిన మాట మరిచిపోకు!" బళ్ళున తలుపుతీసి బయటకు రాబోయిన వేణూ గుమ్మంలోని జానకిని చూచి అగ్గిమీద గుగ్గిలంలా అయిపోయాడు

"ఏం? ఎందుకొచ్చావు? అన్నయ్య ఏమన్నా పరువుగా బ్రతుకుతున్నాడేమో అని వచ్చావా?"

"అన్నయ్యా" బాధగా అంది జానకి


"అన్నయ్యా? ఎవరు నీఅన్నయ్య? నీవు ఇంట్లోంచి వెళ్ళిననాడే నీ అన్నయ్య చచ్చిపోయాడు నీకు అన్నయ్యలేడు వెళ్ళు ఎక్కడనుంచి వచ్చావో అక్కడికే వెళ్ళు అంటూ గభాలున లోపలకు పోయి తలుపు మూయబోయాడు వేణు

అంతదాకా మవునంగా నిలుచున్న రఘు 'బావగారూ!' అంటూ ముందరకొచ్చాడు

'షటప్' ఎవరునువ్వు? బావగారుట బావగారు! అది నా చెల్లెలూ కాదు! నేను నీ బావనూ కాను. ఒళ్ళు దగ్గర పెట్టుకో అమాయకులైన ఆడపిల్లల జీవితాలతో చెలగాటాలాడే నీలాంటి వాళ్ళంటే నాకు పరమ అసహ్యం దానికి బుద్ధిలేకపోతే నీకు లేదూ! కులం తక్కువ వాడివే! ఎలాచేసుకున్నావిపెళ్ళి నీకు మటుకూ కాలగోత్రాలక్కరలేదూ ముక్కూ ముఖం తెలియని నన్ను బావా అని పిలిచేందుకు నీకు సిగ్గు వేయటం లేదూ? వెళ్ళు! ఇంకెప్పుడూ ఈ చాయలకు రాకండి ఈసారెప్పుడైనా వచ్చారా జాగ్రత్త!" అరుస్తూ తలుపు మూయబోయిన అతన్నిచూచి మరోసారి ముందుకొచ్చాడు రఘు

"యూ రాస్కెల్ గెటవుట్!" తలుపు దభాలున మూసి తలుపుకడ్డంగా నిలుచున్నాడు వేణు అన్నపూర్ణ కిటికీలోంచి దీనంగా చూస్తూ వెక్కివెక్కి ఏడుస్తోంది ఇంకేం చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఏడుస్తూ నిలుచున్న భార్య చేయి పుచ్చుకుని నెమ్మదిగా నడిపిస్తూ రిక్షా దగ్గరకు తీసుకెళ్ళాడు రఘు ఏనాడూ కళ్ళవెంట నీరురాని జానకి వెక్కివెక్కి ఏడుస్తూంటే అతని మనస్సు వికలమైపోయింది. వేణూ అన్నమాటలకు కూడ అతను బాధపడలేదు. నెమ్మదిగా జానకిని రిక్షాలో కూర్చోపెట్టాడతను.

జానకి ఇంకా వెక్కివెక్కి ఏడుస్తూనే ఉంది తల్లి తండ్రి ఇద్దరూ చనిపోయారని తెలియగానే ఆమె పాతాళానికి క్రుంగి పోయింది తన మూలంగానే వారు చనిపోయారనే భావన కలుగగానే ఆమె గుండెనెవరో రంపపుకోత కోసినట్లయింది నిజమే! అన్నయ్య చెప్పినట్లు తను అంతదూరం ఆలోచించనే లేదు తల్లితండ్రులను చూడాలని ఉన్నా తననేమయినా అంటారనే ఉద్దేశంతో ఆకోరికను అతికష్టంతో అణుచుకోగలిగింది వారు చనిపోయా



జా, తెలిసి జెప్పుతోసుంచి. వారి అలాగా ఆమె కళ్ళనుంచి అశ్రువులు ఆడుతున్నాయి. అన్యాయంగా అమ్మా నాన్నలను పొట్ట ను పెట్టు కుంది వారు చెప్పినట్లుగా రామంని తోసుకుంటే వారన్నా తృప్తిగా ఉండేవారు కానీ తనకా ఆలోచనేది ? తన సుఖమే తను చూచుకుంది ఈ ఆలోచనరాగానే ఉలిక్కిపడి రఘూకేసి చూసింది జానకి అతనూ ఆమెనే చూస్తున్నాడు పశ్చాత్తాపమంటే ఏమిటో తెలియని జానకి తను చేసుకున్నందుకు ఇపుడు పశ్చాత్తాప పడుతోంది నిజంగా జానకి జీవితం నాశనం చేశాడతను క్షమించు జానీ!' బాధగా అన్నాడు రఘూ


అతనిముఖం వంక తిరిగిన జానకి అతను పడే బాధచూచి 'రఘూ!' అంటూ అతని ఒడిలో వాలిపోయింది

''నిజం జానీ! మీఅన్నగారు చెప్పినట్లు నేను నిన్ను నాశనం చేసాను అనవసరంగా నీ జీవితంలో అడుగుపెట్టాను కానీ కానీ ఆడపిల్లలతో చెలగాటాలాడటం నాకేనాడూ తెలియదు ఏకాకిగా ఉన్నవాకు, అలనా పాలనా ఎరుగని నా ఒంటరి జీవితానికి నీ పరిచయం ఎడారిలో అమృతంలా లభించింది అన్నెంపున్నెం ఎరుగని నీవూ, అమాయకంగా ఉండే నీ మాటలూ, అందమయిన ఆ కళ్ళూ నన్ను నీవాడినిగా చేసుకున్నాయి ఎవరూ లేకనుకున్న మనకు మనమే తోడూ జోడూ అవుదామనుకున్నాము అలా నిర్ణయించుకునేముందే నీకన్నీ చెప్పాను అంతకానీ, నిన్ను నిన్ను నేను మోసం చేయలేదు జానీ! మీ అన్న అలా అన్నారని నేను బాధపడటంలేదు జానీ ఆయన చెప్పింది నిజమే కులం, గోత్రం లేక సంఘంలో బ్రతకటం చాలా కష్టం ఆవేశంగా చెప్పుకు పోసాగాడు రఘు

''ఏమిటండీ ఇది? అసలే కుమిలిపోతున్న నన్ను ఎందుకిలా చంపుతారు? ఎవరేమన్నా ఫర్వాలేదు మీరూ, నేనూ ఇద్దరం ఒకర్నొకరు అపార్థం చేసుకుని, అగాధాలు త్రవ్వుకోనంతవరకూ మహేశ్వరుడూ ఏం చేయలేరు పోనీ చెప్పండి మీరు ఇప్పుడు బాధపడుతున్నారా? ఫర్వాలేదు మీ జీవితం లోంచి తప్పుకుంటాను మీరు మరో అమ్మా ఆమె మాట పూర్తికాకుండానే జానకి చెంప చెళ్ళుమంది జానకి కళ్ళల్లో గిర్రున నీళ్ళు, తిరిగింది కొట్టాడన్న మాటేగాని జాని చెంపకేసి తన చేతికేసి పదేపదే చూచుకుంటూ 'జానీ' అన్నాడు బాధగా రఘు

అతను పడే ఆవేదనను చూచి జానకి బరువుగా వాలిపోతున్న కళ్ళు పైకెత్తి అతని ముఖంలోకి చూస్తూ 'ఫర్వాలేదు బాధపడకండి! మీలో ఆ ఆవేశమున్నంతవరకూ నాకేం ఫర్వాలేదు నాకలాంటి ప్రేమే కావాలి మనల్ని ఎవరూ విడదీయలేరు' అంటూ అతని హృదయం మీద తలవాల్చి గట్టిగా పెనవేసుకు పోయిందతన్ని ఆమె తల నిమురుతూ. అలానే ఉండిపోయాడు రఘు.

(ముగింపు పైవారం)



పెద్దకథ

# విడని మబ్బుతెరలు



తాళ్లూరి భాగ్యలక్ష్మి

(గత సంచిక తరువాయి)

గతం కళ్ల ముందర తిరగ్గా..... క్లుప్తంగా తన కథ వివరించింది అన్నపూర్ణమ్మ తోడూ ... నీడా లేక .... ఒంటరిగా బ్రతుకుతున్న . తమకూ ఒక అత్తయ్య ... బావ ఉన్నారు బంధువులూ ... బాధలు పంచుకునేవారూ..... తమకూ ఉన్నారు. ఈ తలంపు మెదలగానే .. రాధ దుఃఖం కట్టలు తెగిన వరదలా పొంగ సాగింది. వెక్కివెక్కి ఏడుస్తూ ... అన్నపూర్ణమ్మ ఒడిలో వాలిపోయిందామె తాను కూడా.... ఏడుస్తూ రాధ తల నిమురసాగింది అన్నపూర్ణమ్మ.

సుధాకర్‌కు ఒక ప్రక్క దుఃఖం, ఒక ప్రక్క సంతోషంగా ఉంది. ప్రతి యువకుడు యుక్త వయస్సులో, తోడూ, నీడగా. . సహధర్మ చారిణిగా ఉండేందుకై..... ఒక కల్పనా సుందరిని వూహించు కునేటట్లుగా.... తాను కూడ వూహించుకున్నాడు. ఆ కల్పనా సుందరే . సజీవ సుందరిగా తనకు సాక్షాత్కరించింది ఆమె తన అత్తయ్య కూతురు! ఆదర్శమూర్తిగా వూహించుకున్న తన అత్తయ్య కూతురామె. అత్తయ్య! అబ్బ! ఎంత బావుందీ అనుభూతి. ఆనందంతో రెండు క్షణాలు కళ్లు మూసుకున్నాడతను. వెనువెంటనే ఎవరో వెన్నుమీద చరచినట్లుగా . ఉలిక్కి పడ్డాడు, సుధాకర్. రాధ ఇంకా ఏడుస్తూనే ఉంది అన్న పూర్ణమ్మ. ..... అనునయ వాక్యాలతో వోదారు స్తోంది తాను కూడా ఏడుస్తూ

"నాన్నా! సుధా! ఏమిటీ ఆలోచిస్తున్నావు? జరగవలసినదంతా చూడు త్వరగా " కర్తవ్యం బోధించింది అన్నపూర్ణమ్మ

"అలాగేనమ్మా!" కంగారుగా అక్కడ నుంచీ వెళ్లిపోయాడు . సుధాకర్

బ్రతికినన్నాళ్లూ . బంధువులూ . తోడూ . నీడా లేక బాధలన్నీ హాలాహలంగా కడుపులోనే దాచుకున్న జానకమ్మ అదృష్ట వంతురాలు.

"కడసారిగా కంటితో చూడకపోయినా .. కాటికి సాగనంపేందుకు సమయానికి వచ్చాను. జానీ!" అంటూ బావురు మంది అన్నపూర్ణమ్మ.

శవవాహకులు తోడురాగా .. స్మశానానికి సాగారు రాధ, అన్నపూర్ణమ్మ, సుధాకర్‌లు, కడసారిగా సాగనంపేందుకు.

సుధాకర్ చితికి నిప్పు ముట్టించాడు

"జానీ! నువ్వు కోరకపోయినా . నీకో మాట ఇస్తున్నాను. నీ బిడ్డలకేం ఫర్వాలేదు రాధను నా కోడలిగా చేసుకుంటాను. కులం, గోత్రం అంటూ అడ్డుపడేవారు..... ఎవరూ .. నాకు లేరు జానీ! నా మాట తప్పకుండా నిలబెట్టు కుంటాను . భగభగ మండుతున్న చితికేసి చూస్తూ రాధను దగ్గరకు తీసుకుంది అన్నపూర్ణమ్మ.

* * *

"యథావిధిగా కర్మకాండంతా కొడుకుచేత చేయించింది అన్నపూర్ణమ్మ అత్త ఆదరాభి మానాలకూ, బావ అనురాగానికీ వారికి ఏలా తన కృతజ్ఞత నందచేయాలో అర్థం కాలేదు రాధకు.

"వేణు అమ్మ పోయిందని తెలిసిన దగ్గరనుంచి కంటికీ మంటికీ ఏకధారగా, ఏడుస్తూన్నాడు. పిన్నాడు తల్లి ఎడబాటులేని ఆ పసి మనసు

ఈ శాశ్వత ఎడబాటుని తట్టుకోలేక పోతోంది. నిద్రలో కూడా తల్లిని పిలుస్తూ నరకం అనుభవిస్తున్నాడతను. అతని పిలుపు వినలేనంత సుదీర్ఘ దూర తీరాలకు తరలి పోయింది ఆ తల్లి ఆత్మ. ఎలాగైనా అమ్మచేత... బాబూ! వేణూ! అని పించుకోవాలని అతని ఆశ. ఆ ఆశ నిరాశే అని తెలిసినా కూడ ఏదో పిచ్చి భ్రాంతితో గుమ్మం వైపు గంటలతరబడి అలా చూస్తూ ఉండి పోతున్నాడు. అతని తీరు చూసి రాధకు భయమేయ సాగింది అతనికి పిచ్చి పట్టదుకద.... అని

కర్మకాండ అయిపోగానే గదిలో కూర్చున్న రాధ దగ్గర కొచ్చింది అన్నపూర్ణమ్మ. అత్త రాక కూడా గమనించకుండా ఆలోచిస్తూ కూర్చుండి పోయింది రాధ. ఆమె ఆలోచనలన్నీ భవిష్యత్తు మీదనే. ఇంతవరకూ అత్త గారి మూలాన కొంతవరకు అమ్మను మరచిపోగలిగింది. ఈ రోజుతో వారు కూడా వెళ్ళిపోతారు ఎలా ఎలా? ఒంటరిగా అమ్మ లేకుండా జీవించటం? ప్రతి సంఘటనా అమ్మను జ్ఞప్తికి తెచ్చేదే! ప్రతి వస్తువూ అమ్మ స్మృతి చిహ్నమే! భోజనం వేళకాగానే తీయగా 'అమ్మా రాధా! అన్నానికి రామ్మా!' అన్న పిలుపు వినిపిస్తుంది చెవులకు. అమ్మ పిలుస్తున్నదని చటుక్కునలేచి రెండడుగులు వేయగానే అమ్మ తమ కింక లేదని గుర్తుకు వచ్చి అక్కడే చతికిలబడుతుంది, ఏడుస్తూ. అమృతాన్ని త్రాగించే "అమ్మా" అన్న పిలుపుకి తామింక నోచుకోలేదు. అమృతమయి అయిన అమ్మ ఒడిలో తలదాచుకోలేని అదృష్టహీనులు తాము. పదే పదే అమ్మ రూపే తిరుగాడుతోంది కళ్ళ ముందర. భగవాన్! ఈ బాధ నేను భరించలేను! పగవారికైనా సరే! ఈ మాతృవిహీనులయే దుస్థితి రానీకు. అప్రయత్నంగా ఆ మాటలు పైకే అనేసి రెండు కాళ్ళ సందున తలపెట్టుకుని భోరున ఏడువసాగింది రాధ.

ఆమె పడుతున్న బాధ చూస్తున్న అన్నపూర్ణమ్మ, రాధ దరికొచ్చి ఆమె ప్రక్కనే చతికిలబడింది, రాధా అంటూ. రాధ ఆమె ఒడిలో వాలిపోయింది. "శే రాధా ఏడవకు! అంతా అయిపోయింది. ఇంక దుఃఖం దిగమింగుకోవటం తప్ప మనం చేయగలిగిందేమీ లేదు. అందుకనే నీకో మాట చెప్తామని వచ్చానమ్మా!" అంది రాధ తల నిమురుతూ అన్నపూర్ణమ్మ.

"చెప్పత్తా! ఏం చేయమంటారు?" దీనంగా తలెత్తి అన్నపూర్ణమ్మ కళ్ళల్లోకి చూస్తూ రాధ.

"చూడమ్మా! ఈ రోజుతో అన్నిబంధాలూ తీరిపోయాయి. ఇక మేమిక్కడ ఎందుకూ? అందుకని ఆమె మాట పూర్తి కాకుండానే. "అత్తా! అప్పుడే మమ్మల్నిలా వదిలి వెళ్ళిపోతారా? మరి నాలుగురోజులుండండి! మిమ్మల్ని చూస్తుంటే కాస్త అమ్మను మరచి పోగలమేమో! నేనెలాగయినా తట్టుకుంటాను. వేణు! వేణు అసలే జబ్బు మనిషి. వాడి మనససలే సున్నితం. అతి చిన్న విషయానికే గడగడలాడిపోతాడు. మరి ఎలా తట్టుకుంటాడో ఏమో. వాడు కొంచెం తేరుకునేవరకూ మీరిక్కడే ఉండాలి! నామాట కాదనకండత్తా!" దీనంగా ఆశగా అన్నపూర్ణమ్మ ముఖంలోకి చూస్తూ ఆమె రెండు కాళ్ళూ గట్టిగా పట్టుకుంది రాధ.

"పిచ్చితల్లీ! మిమ్మల్ని వదలి మేమెక్కడికెడతామమ్మా! ఇంతేనా ఈ అత్తను అర్థం చేసుకుంది! పిచ్చిరాధా! మేమిద్దరమే వెళ్ళటం లేదు. మాతోపాటు మా కోడలు రాధ, మాఅల్లుడు వేణూ కూడ వస్తున్నారు. అర్థమయిందా!" అంది అన్నపూర్ణమ్మ నవ్వుతూ.

"అత్తా!" ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూస్తూ ఉండిపోయింది రాధ.

"సరే! పద తర్వాత ఆలోచిద్దువుగాని. ముందర సామాను సర్దాలి." అంటూ ఆమెను లేవదీసి చేయి పట్టుకుని నడిపించుకుంటూ వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ.

* * *

"కొద్ది సామానుతో, రెండు మూడు పెట్టెలతో, కార్లోంచి దిగింది రాధ. ఆమెకంతా, అయోమయంగా ఉంది. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ అన్నపూర్ణమ్మ వెనకాలే కాంపౌండ్ వాల్ దాటి లోపల కడుగు పెట్టింది. పనిమనిషి లక్ష్మి బిందెతో నీళ్ళు తెచ్చి చెంబుతో అందించింది కాళ్ళు కడుగుకునేందుకు. మౌనంగా అన్ని వైపులా పరికించి చూస్తూ కాళ్ళు కడుక్కుంది రాధ. వేణుని, డ్రైవరూ, సుధాకర్ చెరో రెక్కా పట్టుకుని లోపలకు తీసుకొచ్చారు. సన్నగా రివటలా ఉండే వేణు తల్లి మరణంతో చిక్కి సగమయాడు. అతనికి కూడ అంతా అయోమయంగా ఉంది. అమ్మ పోవటమేమిటి, దాక్టరుగా పరిచయమయిన సుధాకర్ తన బావ అవటమేమిటి, తామీ ఇంటికి రావటమేమిటి ఆలోచిస్తూ లోపల కొచ్చాడతను.

"రా రాధా! రామ్మా! లక్ష్మీ! చిన్నమ్మగార్కి మేడ మీద గది శుభ్రం చేసి సర్దు! బాబుగార్కి కూడా అమ్మాయిగారి ప్రక్కగదే సర్దు. 'ముందు ఇల్లంతా చూపించు!' ఆజ్ఞాపించి 'రామ్మా! అంతా చూసిరా!' అంది అన్నపూర్ణమ్మ.

మౌనంగా పనిమనిషి వెంట రాజభవనంలా ఉన్న ఆ ఇంటిని చుట్టబెట్టి నెమ్మదిగా హాల్లోకి వచ్చింది రాధ.

"రామ్మా! కాఫీ త్రాగి స్నానం చేయి! కాస్త విశ్రాంతి తీసుకోవచ్చు" లక్ష్మీ! స్నానానికినీళ్ళు రెడీగా ఉంచు" అంటూ రాధను డైనింగ్ హాల్లోకి తీసుకెళ్ళింది. అప్పటికే టేబుల్ మీద కాఫీ టిఫిన్లు, రెడీగా ఉంచి చేతులు కట్టుకు నిల్చున్నాడు వంట మనిషి.

కాఫీ, టిఫిన్లు కానిచ్చింది రాధ. ఇక "వెళ్ళి విశ్రాంతి తీసుకోవమ్మా. అమ్మను మరచిపోయేందుకు ప్రయత్నించు. నేనే మీ అమ్మ ననుకో. బాధ పడకు, నువ్వు బాధ పడుతూంటే వేణూ మరీ బెంబేలు పడిపోతాడు. ఏం చేస్తాం చెప్పు! జాలి లేని తల్లి, నాకు ప్రియసఖి! నీకుమల్లేనే నాకూ ఈ బాధ భరించ శక్యం కాకుండా వుంది. ఏం చేయనూ?" రాధను ఓదారుస్తూ తనుకూడా కన్నీరు పెట్టుకుంది అన్నపూర్ణమ్మ. ఇంతలో సుధాకర్ వచ్చాడు. అతను రాగానే అతనికి కాఫీ టిఫిన్లు అమర్చటంలో నిమగ్నమయింది అన్నపూర్ణమ్మ. తానక్కడ కూర్చుండటం బాగుండదని నెమ్మదిగా లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది రాధ. తన సామానంతా అందులో సర్ది గదిని నీటుగా తయారు చేసింది లక్ష్మి. గదిలోకి రాగానే ముందుగా రాధ దృష్టి తల్లి పెట్టె మీద పడింది. అది చిన్న రేకుపెట్టె. తుప్పుపట్టి రంగంతా వెలిసిపోయి చాల వికారంగా తయారయింది. అయినా. అమ్మ పెట్టె.. అన్న అభిమానంతో దాన్ని తెచ్చుకుంది రాధ. తల్లి దాన్ని తెరువగా తానుగాని, వేణూకానీ ఎపుడూ చూడలేదు. అందుకే దాన్ని తెరచేందుకు గట్టి ప్రయత్నం చేసి సఫలీకృతురాలైంది రాధ. అందులో ఒక పట్టు చీర చిన్న సొరుగులో ఏవో ఉత్తరాలూ తప్ప మరేమీ లేవు. అమ్మ అవి ఎందుకు అంత భద్రంగా దాచుకుందో అర్థం కాలేదు రాధకు.

ఆ చీర మీద పురుగులు పాకుతున్నాయి. అమ్మ అంత అభిమానంగా దాచుకున్న చీర అలా పురుగుల పాలవటం చూడలేకపోయింది. అందుకే ఆ చీర దులిపే ఉద్దేశంతో దాని మడత పూర్తిగా విప్పేసింది.

విప్పిన చీరమడతల్లోంచి ఒక పెద్ద కవరు క్రిందపడింది. అమ్మకి ఎవరు రాశారో ఆ ఉత్తరం? ఆత్రంగా కవరు చింపి ఉత్తరం బయటకు లాగింది రాధ. ఉత్తరం పైభాగంలో "అనూకి" అని ఉంది. అనూ అంటే? ఒక్క క్షణం ఆలోచించి వెంటనే అర్థమయ్యాక అది గ్రహించి ఆ ఉత్తరం చేతబట్టుకుని.. క్రిందకు పరుగెత్తింది రాధ. పరుగెత్తుకొస్తున్న రాధను చూసి అన్నపూర్ణమ్మ కంగారుగా ముందర కొచ్చింది, 'ఏమైయింది రాధా!' అంటూ.

"అత్తా! అమ్మ ఉత్తరం రాసింది మీకు" ఆయాసపడుతూ కవరు అందించింది రాధ.


ఆత్రంగా మడత విప్పి చదువసాగింది అన్నపూర్ణమ్మ.

"ప్రియమైన,


అనూ! నీకు నేను రాసే ఆఖరి ఉత్తరం ఇదే ననుకుంటాను. ఇది నీకు అందుతుందో లేదో చెప్పలేను. అయినా రాయకుండా ఉండలేను. అందుకే రాస్తున్నాను. నీవు ఎదురుగా లేకపోయినా, ఎప్పుడూ నా కళ్ళముందరే ఉంటావు. నాకు మనసులో బాధ కలిగినపుడల్లా నీతోనే చెప్పుకుంటాను, నీ వెదురుగా లేకపోయినా నేను చెప్పేదంతా నువ్వు, విని నన్ను ఓదారుస్తావనీ, "పిచ్చిదానీ బాధ పడకూ! అంటావనీ. నా ఆశ. ఇదంతా నా భ్రమ అనీ తెలుసు. ఏమిటో, నా పిచ్చిగానీ నీ వెక్కడా, నే నెక్కడా? పతిసుతులతో ఆప్యాయ్యతతో, తులతూగుతూ చల్లగా సంసారం సాగించే నీవెక్కడ? చాలీచాలని అన్నంతో చింకిపాతలతో శరీరం దాచుకుంటూ, ఏదో ఆశ.. "ఇంకా నీవు ముందర సుఖపడతావు మనూ!" అని హెచ్చరిస్తుంటే జీవచ్ఛవంలా బ్రతికే నేనెక్కడా? పోనీలే నీవన్నా సుఖంగా ఉన్నావు అంతే చాలు.

ప్రత్యేక చికిత్స
Licenced under M. & T. P.
Act — Rule (83)
వీర్యస్తంభనము:— ధాతునష్టం ఆపి మంచి బలం పుష్టి కల్గించి, శీఘ్ర స్ఖలనం పోవుటకు పాలతో సేవించే TONIC PILLS.
1 సీసా రూ. 22/— పైకం పంపాలి.
డా. రత్నం సన్స్, (Estd 1904)
అజంపురా రైల్వే వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్ — 36 ఆం. ప్ర.

ఏజెంట్లు కావలెను
30% కమిషన్‌మీద ప్రఖ్యాత "ఎస్కార్" 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు, శాంపిలు ట్రాన్సిస్టర్‌కై నేడే వ్రాయండి.



JAPCO, (APTWM-27)
P.O. Box 1382, Delhi—6.




లివెన్సా
వాడండి
DZ 1613 ATG

# విడిన మబ్బు తెరలు

"ఆరోజు, అంటే.. అన్నయ్యా మమ్మల్ని బయటకు వెళ్ళగొట్టిన రోజన్నమాట! ఆవేళే..ఆ ఊరు విడిచి వెళ్ళిపోయాము రెక్కలు విప్పుకుని. మీకు మా గురించి ఏ విషయమూ తెలియనంత దూరం వెళ్ళిపోయాము. అష్టకష్టాలు పడి వారంరోజుల్లో, ఉద్యోగాలు సంపాదించుకున్నాము. గుట్టుగా కాలక్షేపం చేయసాగాము. మరిరెండేళ్ళకి నేను కడుపుతో ఉన్నాను. పురుడు టైము వచ్చేదాకా ఉద్యోగం చేస్తూనే ఉన్నాను. కానీ ఒకనాడు, హఠాత్తుగా.. నాచేత రిజైనిప్పించేశారు. ఎందుకంటే చెప్పరు. "నీకు తెలియదు జానీ! నామాట విను. అంతే నిన్నూ, బాబునీ.. నేను పోషించగలను. అంతేకాదు, ఇపుడే కాదు, నీవింకెపుడూ ఉద్యోగం చేయవద్దు చేస్తే.. నామీద ఒట్టే అని.. బలవంతాన.. చేతిలో చేయి వేయించుకున్నారు. ఆ ప్రామిసే.. నన్నింతవరకూ.. కట్టి పడేసింది. అందుకే.. నా బిడ్డలు ఆకలితో అల్లాడుతున్నా.. వంటలక్క పని చేశాను కానీ.. నా డిగ్రీ ఉపయోగించుకోలేదు. రాధను చదివించాలనుకున్నాను. మా తొలి కాన్పు ఫలితమే రాధ. చిన్నారి రాధ తప్పటడుగులు వేస్తే.. ఆనందంతో పొంగిపోయేవారు. నాన్నా.. అని.. చిలుకపలుకులు పలికితే అందలమెక్కేవారు. నేను కొంచెం తలనొప్పిగా ఉందంటే ఆఫీసు కెళ్ళకుండా.. నానా గొడవా చేసేవారు. అలాంటి నాస్వామి.. చెప్పకుండా.. మమ్మల్ని ఒదిలి.. ఏదో ఊరు క్యాంపుకి వెళ్ళారు. అపుడు వేణూని కడుపుతో ఉన్నాను. వారంరోజులు దాటిపోయింది. ఉహూ! వారి జాడలేదు. ఆఫీసు కెళ్ళి ఎంక్వయిరీ చేశాను. క్యాంపు కెళ్ళిన వారింకా తిరిగి రాలేదన్నారు. అమ్మయ్య! అనుకుని.. ఇంటికి వచ్చేశాను. కానీ.. కానీ అనూ! నా జీవన జ్యోతి హఠాత్తుగా కొడిగట్టి ఆరిపోయింది. నా పసుపు కుంకుమలు గంగలో కలిశాయి. నా చిన్నారి రాధ.. ఇంకా భూమి మీద పడని.. నా రెండవ ఫలం తండ్రి లేని వారయ్యారు. క్యాంపు నుంచి వస్తూంటే హఠాత్తుగా లారీకి గుద్దుకుని.. జీపు.. చిన్నాభిన్నమయిపోయింది. అందులోని ముగ్గురు.. తోటి ఉద్యోగులతో.. సహా..నా దైవం కూడా.. ఏం. రాయను? అనూ ఎలా రాయను? ఇపుడు ఒక్కసారిగా ..నా గుండె పగిలి చచ్చిపోతే, పోనీ..పిచ్చెక్కితే! అబ్బ! అంత అదృష్టమెక్కడ? ఈ దురదృష్ట జాతకురాలికి. ఆయన.. నా కళ్ళ ముందర పోయినా.. రాయిలా.. నేను.. నేను బాగానే ఉన్నాను అనూ. ప్రాణంలో ప్రాణంగా ప్రేమించానే! అలాంటి నాస్వామి పోయాక.. నేనెలా.. బ్రతికానో నాకే.. తెలియటంలేదు. చిన్నారి రాధ.. నాన్న ఏడమ్మా! అంటే ఏం చెప్పను? ఒక్కక్షణమన్నా తండ్రిని వదిలి ఉండేదికాదు. ఆయన క్యాంపు కెళ్ళిన.. వారంరోజులూ.. కంటి మీద కునుకే లేదు. తండ్రి గుండెల మీద నిద్రపోతే కానీ.. దానికి నిద్ర పట్టదు. ఎలా ఈ బిడ్డను ఓదార్చటం? ఎలా ఒంటిగా బ్రతకటం? అన్నీ సమస్యలే! ఈ బిడ్డల్ని పోషించేదెలా.. ఆయన కిచ్చిన బాస తప్పేదెలా? అలా.. ఆలోచనలతోనే కాలం వెళ్ళబుచ్చసాగాను. వేణు పుట్టాడు. మేనమామ పోలికలు.. పుణికి పుచ్చుకున్నాడని.. వాడికి వేణు, అనిపేరు పెట్టాను. వేణు పుట్టగానే వాడినీ, రాధనూ, నేనిచ్చి.. నిశ్చింతగా చచ్చిపోదామనుకున్నాను. కానీ, వెంటనే.. అన్నయ్య మాటలూ.. వాడి రూపమూ, కళ్ళ ముందర తిరిగింది, ఫలితం ఘోరంగా ఉంటుందని గ్రహించాను. అందుకే.. నా బిడ్డల్ని నేనే పెంచాలని నిశ్చయించుకున్నాను. ఎలాగూ తండ్రిలేని బిడ్డలయ్యారు. అలాంటి వారిని.. తల్లి కూడా లేకుండా దిక్కులేనివారిని చేసే కంటే.. ఆ బిడ్డల సుఖశాంతుల కోసం బ్రతకుటే మేలని తోస్తోంది. అందుకే దృఢంగా నిశ్చయించుకున్నాను. శరీరాన్ని ఎన్నివిధాల కష్టపెట్టగలనో.. అన్నివిధాల.. కష్టపడుతున్నాను. వంటలక్కగా, ప్రయివేట్లు చెబుతూ, మిషను కుడుతూ, విస్తళ్ళు కుడుతూ.. కాలానికి కళ్ళెం వేసి.. నా బిడ్డల భవిష్యత్తుకై దృఢంగా పునాదులు వేసుకోసాగాను. వారిరెక్కలు వారికొస్తే ఇంక నేనేమయినా.. ఫర్వాలేదు. అదే నా ధ్యేయం. మీకు, రాధ కంటే ముందుగా.. ఒకొడుకు పుట్టాడని విన్నాను. వాడికి నా ఆశీస్సులు. నీకూ, అన్నయ్యకూ.. నా నమస్కారములు. ఎప్పటికైనా.. నువు నా దగ్గరకు వస్తావనీ.. జానీ! అని పిలుస్తావనీ, నీ ఒడిలో వాలి.. క్షణమయినా.. ఈ ఐహిక బంధాల నుండి.. విముక్తురాల్ని అవుదామనీ.. ఆశతో ఎదురు చూస్తాను. నా గురించి.. మీకేమీ తెలియక పోయినా.. మీ గురించి.. అన్నీ తెలుసుకుంటూనే ఉన్నాను. తప్పయితే క్షమించు.

దురదృష్ట జాతకురాలు
జాని"

అన్నయ్య! పిచ్చి జానీ! ఇంకెక్కడ నీ అన్నయ్య! నిన్ను వెళ్ళగొట్టిన నాటినుంచీ.. మనోవేదనతో.. ఏమీ తోచక.. అహోరాత్రాలూ హాస్పిటల్లోనే గడుపుతూ.. అవసరమయితే.. ఆనందాన్ని అందిస్తాయనే భ్రాంతితో విషభాండాలు సేవిస్తూ సర్వం, మరచేందుకు విశ్వప్రయత్నం చేసేవారు. ఆయన నిన్ను ప్రేమించినంతగా నన్ను కూడా ప్రేమించలేదు జానీ! పైకి ఎంత గంభీరంగా తిరిగినా అనుక్షణం.. నీరూపే ఆయన కళ్ళముందర తిరుగుతోందని బాగా తెలుసు. అందుకే.. ఓరోజు నెమ్మదిగా నీ గురించి.. మాట్లాడపోతే.. మండిపడ్డారు.

అదంతా పైపై బింకమేనని.. నాకు బాగా తెలుసు. ఎందుకో.. ఆ ఆత్మవంచన? ఆరోజే.. తన మనసులోని.. భావాలను కార్యరూపంలో పెడితే, మనమిలా దిక్కులేని వారమయేవారం కాదు. కానీ అందుకు మనం నోచుకోలేదమ్మా. సంఘానికీ పరువుప్రతిష్ఠలకూ జడిసి.. ఆపని చేయలేక పోయారు. ఇక.. నేనంటావా? నిలాగే.. ఆడదాన్ని. ఏమీ చేయలేని. నిర్భాగ్యురాన్ని. అన్ని పోగొట్టుకున్న అభాగ్యురాల్ని జానీ! అంతులేని.. త్రాగుడుతో ఆయన ఆరోగ్యం దెబ్బతింది. ఎంత చెప్పినా వినలేదు. త్రాగుడూ, జూదం ఇంకా చెప్పాలంటే వ్యభిచారం.. అన్నీ ఆయన్ను వశపరచుకున్నాయి.

'నీ తర్వాత.. ఇంటికి చేరి.. ఆ రిపోర్టు చూసి కుమిలి కుమిలి ఏడవటం తప్ప. ఏమీ చేయలేని అసహాయురాల్ని. పగలంతా హాస్పిటల్లో.. కష్టపడి పనిచేసి రెండు చేతులా.. సంపాదించేవారు ఇంటికి వచ్చి నోట్ల కట్టలు నా ముఖాన విసిరి బయటకు వెళ్ళిపోయేవారు ఇదేనా? జానీ! నేనాయన్నుంచి ఆశించింది? మనసారా ప్రేమించింది అందుకేనా? నాకు కావలసింది డబ్బేనా? అందుకేనా ఆయన్ను పెళ్ళి చేసుకున్నదీ?

పగలంతా పనితోనూ, రాత్రిళ్ళు ఆవిధంగానూ. గడిపే ఆయన బాబుని కన్నెత్తి కూడ చూచేవారు కాదు వాడలా పెరుగుతూనే ఉన్నాడు. తండ్రి ఉన్నా లేని దురదృష్టవంతుడు సుధ.

ఒకరోజు. రాత్రి పన్నెండు గంటలకు వచ్చి నాలుగు మెతుకులు కతికి తిరిగి బయట కెళ్ళబోయారు. అడ్డు ఎడ్డాను "నీకు తెలీదు అనూ నేనిక్కడ ఉండలేను నన్ను వెళ్ళనీ అన్నారు. ఊహూ! ఈరోజు మిమ్మల్ని బయటకు వెళ్ళనీను, అన్నాను తలుపుకు అడ్డంగా నులుచుని. 'ఏమిటీ దౌర్జన్యం?' ఆయన కళ్ళు నిప్పులు కురిశాయి అంత కోపంగా ఉండగా ఆయన్నెపుడూ చూడలేదు ఒక్కక్షణం అలానే ఉండిపోయాను. మరుక్షణం మెరుపులా ఒక ఆలోచన వచ్చింది బాబుని చూపిస్తే ఆ తండ్రి హృదయం కరుగదూ! ఆ ఆలోచన రాగానే గబగబా నిద్రలో అమాయకంగా నవ్వుకుంటున్న బాబుని తీసుకొచ్చి ఆయన పాదాల దగ్గర పడుకోబెట్టాను, అడ్డంగా. ఒక్కక్షణం వాడి ముఖంలోకి చూచి. నెమ్మదిగా కాలితో పక్కకు నెట్టి బయట కెళ్ళిపోయారు

'జానీ! ఆనాడు నేను పడ్డ బాధ అబ్బ ఎవరూ పడి ఉండరు పిచ్చిదాన్ని అలాగే నిద్రపోతున్నాడు సుధ నెమ్మదిగా వాడిని మంచం మీద పడుకోబెట్టి వాడి వంక చూస్తూ ఉండిపోయాను అలా అలా ఉండగానే ఒక దృఢ నిశ్చయానికొచ్చాను నా ఈ చిన్నారి బాబుని ఆదర్శవంతుడుగా. పెంచాలి సుఖాలకు పొంగి బాధలకు క్రుంగే దుర్బలుడుగా ఉండకూడదు అందుకే ఆరోజునుంచీ డబ్బు కూడబెటసాగాను ఆరోజుల్లో డబ్బే నా ప్రాణం అయింది ఆయన విసిరిన ప్రతినోట్లకట్టా. ఇనప్పెట్టెలో మూలిగి పోగింది. కొన్నాళ్ళకు ఆయనకు క్షయ సంప్రాప్తించింది మందు త్రాగక అలవాట్లు మానక దాన్ని మరింత ముదుర్చుకున్నారు. మంచంలోంచి లేవలేని స్థితిలో నాకు లొంగారు ఏం చేయనూ? అప్పటికి అంతా అలివికానంతగా ముదిరిపోయింది అయినా మొండి ధైర్యంతో "మదనపల్లి," ఇంకా స్థలం మార్పుకోసం ఆయన్ను పిల్చుని త్రిప్పనట్లు త్రిప్పాను "ఎందుకు అనూ! నీకే పిచ్చి! నేను బ్రతుకుతాననే! పిచ్చి అనూ, నాకై నేనే కావాలని ఇలాంటి పరిస్థితి తెచ్చుకున్నాను నాకీ చేసిన అన్యాయానికి నాకై నేను విధించుకున్న శిక్ష ఇది ఇంకా దైవసన్నిధిలో ఇంతకంటే పెద్ద శిక్ష ఉండవచ్చు నన్ను నన్ను క్షమించు చేసుకుని. చాల కష్టాలు అనుభవించావు నిన్నే విధంగానూ. సుఖపెట్ట లేకపోయాను. క్షమించు

అంటూనే జానీ.. నేను బతికుంటే క్షమించమన్నానని చెప్పు. అవకాశముంటే... ఆమెతో బాంధవ్యం కలుపుకో. బాధ పడకు!" అంటూ కన్ను మూశారు. జీవచ్ఛవంలా. నేను బ్రతికున్నాను. నా బాబుని డాక్టర్ చదివించాలనుకున్నాను. అందుకు కావలసిన డబ్బు నా దగ్గర ఉంది. అనుకున్నట్లుగానే డాక్టర్ చదివించాను నా కలల ప్రకారం వాడిని తీర్చి దిద్దాను అక్కడ "డిస్పెన్సరీ" అమ్మేసి మన శ్యాంతికై. పల్లె, పట్నంకానీ ఈ ఊర్లో బాబు చేత ప్రాక్టీస్ పెట్టించాను చేతనైనంత వరకూ ఒకరికి మేలేకానీ కీడు చేసి ఎరగడు నా బాబు. బయట కాలుపెడితే నమస్కరించి చల్లగా వర్ధిల్లు బాబూ! అననివారు లేరు. అలాంటి నా సుధ యాదృచ్ఛికంగా.. మిమ్మల్ని కలుసుకోవటం జరిగింది. ఆ సంగతి నాతో ముందుగా చెప్పలేదు లేకుంటే నిన్ను నిన్ను తప్పకుండా బ్రతికించుకునేదాన్ని జానీ! జానీ" అంటూ ఎదురుగా జానకమ్మ ఉన్నదనే భ్రాంతితో తన కథలోని బాధనంతా వెడలగ్రక్కుకుని. కుమిలి కుమిలి ఏడ్చింది అన్నపూర్ణమ్మ.

గుమ్మంలో నిల్చుని. అంతా విన్న సుధాకర్ గబగబా లోపలి కొచ్చాడు. అమ్మా అంటూ.

"రాధ, సుధాకర్, ఆమెను మంచం మీదకు చేర్చి ఆమెకు సపర్యలు చేయసాగారు కాసేపట్లో తేరుకున్న అన్నపూర్ణమ్మ. తనకేసి ఆప్యాయంగా చూస్తున్న రాధ, సుధాకర్లను చూసి సంతోషంగా కళ్ళు మూసుకుంది.

మరి రెండు నెలల్లో, రాధ సుధాకర్ల వివాహం అతివైభవంగా జరిగింది. వారి సంతోషం పట్టపగ్గాలు లేకుండా ఉంది. అప్పుడప్పుడే. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నా దలమ.


ఒకరోజు సుధాకర్, రాధ దరికొచ్చి. 'రాధా దీని మీద సంతకం పెట్టు.. అంటూ ఒక లెటర్ ఆమె కందించాడు.

"ఏమిటండీ అది? నా ఆస్తి అంతా మీ పేర పెట్టుకుని బలవంతంగా సంతకం చేయించుకుంటారా? ఆగండి! అత్తయ్యతో చెబుతాను." అంటూ లేవబోయిన. రాధ భుజాల మీద చేతులేసి నొక్కి కూర్చోబెట్టాడు సుధాకర్.

ఇంతలో, అన్నపూర్ణమ్మ. కాఫీ కప్పులతో, అక్కడి కొచ్చింది. "చూడమ్మా! చెప్పిన మాట వినటంలేదు' అంటూ చెప్పబోయిన. అతని, మాటల కడ్డుతగిలింది రాధ, 'అది కాదత్తయ్యా' అంటూ

"ఏది కాదు! నీ ముఖం! వాడు చెప్పినట్లు చేయి. నాకు పనుంది నేను వస్తా" అని అక్కడనుంచి వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ

నవ్వుతూ రాధ వంక చూచాడు సుధాకర్. బుంగమూతితో అతని వంక చూస్తూ. గబగబా దాని మీద సైన్ చేసింది రాధ.



# శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 10


Licensed by the District Collector Warangal. L/No.1 Dt. 8—10—67
(ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషన్ జిల్లా కలెక్టరుగారి కార్యాలయములో సీలు వేయబడినది)

## రూ. 800 లు

### పోటీవేసి గెలుపొందండి !

మొదటి బహుమతి రు. 400 రైట్ ఆన్సర్
రెండవ బహుమతి రు. 250 ఒక తప్పు ఆన్సర్
3 వ బహుమతి రు. 150 రెండు తప్పుల ఆన్సర్

నిఘంటువు : శబ్దార్థ చంద్రిక



ముగింపు తేది : 27—6—1968

ఆధారములు

అడ్డము :— 1. భారతదేశమునకు ఉత్తరపు ఎల్లగా నేర్పడిన పర్వత పంక్తి. 3. ఇది జరిగేది బుద్ధికికే కాని పదిమంది అచ్చట గుమిగూడుదురు వారు. 6. నీతి శతకమును రచించిన యోగీంద్రుడు. 9. తోడ బుట్టినవాడు. 10. దీనివలన సుఖముకంటె దుఃఖమే యెక్కువన్నారు కొందరు భక్తులు. 12. పుష్పవర్ణములు ఒకరోహము. 13. ఉత్తర హిందూస్థానమందలి అతి పవిత్రమైన పుణ్యక్షేత్రము. 17. సాధారణంగా యిది చేయుని నారుందరు. 18. తాళము. 20. చేతికివ్వన తప్పువనకు యిది చేసికిచిన వాలును. 21. ఇది త్రొక్కనేల జారుకుగునేల అంటారు పెద్దలు. 22. బలరామదేవుడు.

నిలువు :— 1. ఊహలలో చరిబాధ యిది క్రము. 2. ఉత్తర దేశమందలి ఒకానొకనది. 4. శ్రీరాముని నిర్మించిన వానరుడు. 5. పేవాడని 7. దీని వృత్యమి మహోజ్ఞము 8. చాలామంది సాధారణంగా వధూవరులకిది సరిపోయేలాగు చూచి వివాహము నిశ్చయింతురు. 10. సూర్యుని భార్య. 11. తెలిసినవాడు. 12. మన్మధుడు. 14. పరమేశ్వరుని ఇల్లాలు. 15. అలుమగలను యిలా అంటాము. 16. మనుల గోపమునకు గురియైనవారు దీని నాశ్రయించుటకంటె గత్యంతరము లేదు. 19. చతుర్యుగములలో ఒకటి.

## కూపను ఒక్కింటికి ఒక్క రూపాయి మాత్రమే

నిబంధనలు :— 1. కూపనుల యందుపులు, కొట్టివేతలులేకుండా తెల్లకాగితముపై చదరము గళ్ళరూపములో గీసి చక్కగా సిరాతో వ్రాసి పంపవచ్చును. లేదా 26 పైసల పోస్టేజి పంపినచో అచ్చు కూపనులు పంపుదుము. కాని లిస్టు రూపములో వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు. 2. ప్రవేశరుసుము ప్రతికూపనుకు ఒక్క రూపాయి చొప్పున మనియార్డరుగాని, మనియార్డర్ లేక క్రాస్‌చేయని పోస్టల్‌ఆర్డర్ ద్వారాగాని పంపాలి. మనియార్డరైనచో M.O. రసీదు కూపనులతో తప్పక జతచేసి పంపవలెను. లేనిచో కూపనులు పోటీలో నుంచబడవు. 3. ఒకపేరుతో రెండు కూపనులకంటె యెక్కువ పంపరాదు. ప్రతి కూపనుపైన మరియు పోస్టల్ ఆర్డరు, మనియార్డర్ ఫారముల వెనుకభాగమున తప్పక పోటీదారుని పూర్తి పేరు, అడ్రసు పక్కైరా విశదముగా వ్రాయవలెను. 4. కూపనులు ముగింపుతేది సాయంత్రం 8 గంటలలోపుగా మాకు చేరునట్లు పంపాలి నియమిత సమయంలోపుగా రానివి కూపనులు పోటీకి చేర్చబడవు. 5. ఈ పజిల్సులో ప్రతిపోటీదారు ఎన్నుకొన్న పైన మొదలు రెండు తప్పులవరకుగల ప్రతి కూపనుకు బహుమతిపొందవచ్చును. 6.A. కీ సొల్యూషను మరియు విజేతల లిస్టు ముగింపు తేది తరువాత ఒక వారములోపుగా ఆంధ్రపత్రిక తెలుగు దినపత్రికలో ప్రకటించబడును. అట్టి లిస్టు కొత్తపజిల్ కూపనులు ఎవ్వైరా ప్రత్యేకముగా కావలసినవారు 25 పైసల పోస్టేజి పంపి పొందవచ్చును. 6.B. తమ కూపనుల పునఃపరిశీలనకోరే పోటీదారులు విజేతల లిస్టు ప్రకటించబడిన తేదిగాయుండి 30 దినములలోపుగా రూ. 5లు స్క్రూటినీ ఫీజు క్రింద మనియార్డరుద్వారా పంపుచూ ఒకదరఖాస్తు స్క్రూటినీ కమిటీ చైర్మన్‌గారిపేర వ్రాసి M.O. రశీదు దానితో తప్పు కలదనిన పజిల్ నెంబరును పంపవలెను. అప్పుడు పిల్లైనంత త్వరలో కమిటీ నిర్ణయాన్ని పోటీదారులకు తెలుపుదుము. అట్టి పోటీదారులు విజేతలైనచో రావలసినబహుమతి మొత్తముతోపాటు స్క్రూటినీ ఫీజుకూడ తిరిగి పంపించబడును. కానిచో స్క్రూటినీ ఫీజు వాపసుచేయబడదు. నిర్ణీత గడువు దాటిన తరువాత వచ్చే ఆక్షేపణలు అంగీకరింపబడవు. 7. కీ సొల్యూషన్‌లోని మాటకు సరిపోని ప్రతిమాట ఒక తప్పుగా గణించబడును. 8. ఈ పజిలు తాలూకు అన్ని విషయములలో మేనేజరుదే తుదినిర్ణయము. 9. ఇండియాలో తప్పయితర దేశములలో నివసించువారు ఈ పోటీలో పాల్గొనుట నిషేధించడమైనది. 10. పై నిబంధనలు ప్రభుత్వ రూల్సుననుసరించి రూపొందించబడినవి. కావున పోటీదారులెల్లరు పాటించి సహకరింప గోరుచున్నాము. 11. కూపనులు మనియార్డర్లు ఈ దిగువ అడ్రసుకు మాత్రమే పంపాలి.

The Manager, Sri Vani Sahitya Puzzles, Warangal-2. (A.P.)


## విరిసిన ముద్దు తెరలు

"అమ్మయ్య! అమ్మాయిగారి కాళ్ళకు బంధాలు పడ్డాయి. ఇదేమిటో తెలుసా? హి రిజిగ్నేషన్.. ఛై.. ఛై.." చిన్నపిల్లాడిలా గెంతుతూ.. బయటకు పరుగెత్తాడు సుధాకర్.

"అమ్మ దొంగా!" అంటూ ఆశ్చర్యపోయి.. అంతలోనే నవ్వుకుంది రాధ.

* * *

"అబ్బ! అంతలా.. ఒక్కదానివీ నవ్వుకోకపోతే కాస్త మాకు కూడా చెబితే నీ సొమ్మేం పోయింది? కాస్త మేం కూడా కులాసాగా నవ్వుతాం కదా!" అంటూ అక్కడే కుర్చీ దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు సుధాకర్. అతని చేతిలో ఒక కవరుంది.

"ఏమిటండీ ఆ ఉత్తరం?" ఆత్రంగా.. అడుగుతున్న భార్య వంకచూస్తూ.. "చెబితే ఏమిస్తావు?" చిలిపిగా చూస్తూ అడిగాడు సుధాకర్.

"ఏముంది? మీకివ్వేందుకు? నాది.. అంటూ ఏదన్నా మిగిలితేగా" నెమ్మదిగా లేచివచ్చి. అతని కాలర్ సవరిస్తూ అంది రాధ.

ఒక్కక్షణం ఇద్దరూ.. అలానే ఉండిపోయారు.

"ఏమిట్రా! అసుర సంధ్యవేళ దీపం పెట్టకుండా.. ఆ చీకట్లో కూర్చున్నారు.' లైటు వేస్తూ అడిగింది అన్నపూర్ణమ్మ.

'అబ్బే! ఏం లేదమ్మా!' తడబడుతూ లేచి నిల్చున్నాడు సుధాకర్.

"ఆ ఉత్తరమేమిటే! నేను రావాలా?" అడిగింది అన్నపూర్ణమ్మ. అవునమ్మా! అమ్మాయి పస్తుందట.. తనకేమీ అభ్యంతరం లేదని రాశాడు.. అని ఉత్తరం తల్లి చేతికిచ్చాడు సుధాకర్.

"అయితే ఇంకేం? ముహూర్తాలు పెట్టిద్దాం" అంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయిందామె.

"ఇప్పుడు చెప్పు! ఏమిస్తావు?" లాలనగా భార్య భుజాల మీద చేతులేసి.. అడిగాడు సుధాకర్.

అతని ముఖంలోకి.. చూచి.. "మీకో..ప్రత్యే రూపాన్ని." అంది రాధ.

"అంటే..." అర్థంకాక. అలా చూస్తూండి పోయాడు సుధాకర్.

"పాపం! ఏమీ తెలియదు కదూ!" అంది రాధ నవ్వుతూ.

"ఏమిటే..రాధా!" అర్థమయినా..అర్థంకానట్లు ముఖం పెట్టాడు సుధాకర్.

"పండంటి.. బాబు..ని.." సిగ్గుతో ముఖం రెండు చేతులతో కప్పేసుకుంది రాధ.

"అమ్మ దొంగా.." అంటూ ముందరకొరిగాడు సుధాకర్. అప్పుడే ఉదయిస్తున్న చందమామ వాళ్ళని చూచి సిగ్గుతో.. తను కూడా..మబ్బులో దాక్కున్నాడు.

(అయిపోయింది) ●